జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 297 | హైదరాబాద్, జనవరి 06 శనివారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

### పార్లమెంటు ఎన్నికలపై..

# కాంగ్రెస్ నజర్

## రేవంత్ రెడ్డి ముందు బిగ్ టాస్క్..



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ తరుణంలో తెలంగాణ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఎక్కువ స్థానాలను దక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వంపై పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఒకపక్క ఇచ్చిన హామీలు నెరవేర్చడం, మరోవక్క ప్రభుత్వ యంత్రాంగాన్ని గుప్పిట్లోకి తెచ్చుకోవడం వంటి పెద్ద సమస్యలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందున్నప్పటికీ.. వాటిని అధిగమించేందుకు తన మార్క్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ రెండు కాకుండా మరో తీవ్రమైన సవాల్ రేవంత్ రెడ్డి ముందు ఉంది. అదే రాబోతున్న పార్లమెంట్ ఎలక్షన్స్.. పిసిసి అధ్యక్షుడిగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథంలోకి తీసుకువెళ్లిన విషయంలో రేవంత్ పాత్ర కీలకమైంది. ఇప్పుడు పార్లమెంటు ఎలక్షన్స్ వరకు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు అనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. ఒకపక్క పార్టీ అధ్యక్షుడుగా మరోవక్క ముఖ్యమంత్రి హోదాలో పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించడం ఇప్పుడు రేవంత్ రెడ్డి ముందున్న బిగ్ టాస్క్. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, భువనగిరి, నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, పెదపల్లి పార్లిమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలు ఏకపక్షంగా గెలవడంతో ఇక్కడ పార్లమెంట్ స్థానాలు గెలిచే (మిగతా 2లో..)

# చట్ట సభల్లో అన్ని కులాలకు సమన్యాయం

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): చట్ట సభల్లో అన్ని కులాలకు సమన్యాయం దక్కేలా ఆల్ తెలుగు ప్రజా పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. కుల జనాభాను బట్టి ఎన్ని సీట్లు ఇవ్వాలో నిర్ణయిస్తామని , కుల జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో అన్ని కులాల కు ఆల్ తెలుగు ప్రజా పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో పట్టుమని పది శాతం కూడా లేని రెండు కులాలు మాత్రమే అన్ని పదవులు తీసుకున్నారని, వారికి ఎమ్మెల్యే గా పోటీ చేయాలంటే 90%శాతం ఉన్న జనాభా ఈ 10 %శాతం ఉన్న వాళ్ళని ఆదుకుంటున్నారని ఇకనుంచి అలా టికెట్స్‌ను అడుక్కునే విధానానికి స్వస్తి పలికి ప్రతి కులం నుంచి దమ్మున్న నాయకుడికి ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడికి మాత్రమే మా పార్టీ టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు అంబేద్కర్ ఆశయాల ప్రకారం కుల జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే గా పోటీ చేయించాలనే సంకల్పంతో ఒక్కొక్క కులం నుంచి ఒక సమన్వయకర్తను నియమిస్తున్నామని,ఈ సందర్భంగా ప్రతీ కులం నుండి సరైన ప్రాతినిధ్యం కోసం పార్టీ ని సంప్రదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందుకోసం పార్టీలో ప్రతి కులం నుండి ఒక రాష్ట్ర సమన్వయ కర్త అనే పదవిని ఏర్పాటు చేశామని, ఆరాష్ట్ర సమన్వయకర్తవారి కుల జనాభా ప్రకారం ఎన్ని సీట్లు ఇవ్వాలి ఏ స్థానాల్లో ఎవరెవరిని నిలబెట్టాలి అనే వివరాలను వారు చర్చించి నిర్ణయిస్తారని , ఇతర కులాల్లో వారితో కూడా సంప్రదించి వారిని కూడా పోటి చేయటానికి సిఫార్సు చేయవచ్చునని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు

## మరోసారి విజృంభిస్తోన్న కరోనా.. 24 గంటల్లో 12 మంది మృతి



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కరోనా మరోసారి విజృంభిస్తోంది. రోజురోజుకీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 761 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. గురువారం ఒక్కరోజే ఈ వైరస్‌కు 12 మంది మృతి చెందారు. కేరళలో అయిదుగురు, కర్ణాటకలో నలుగురు, మహారాష్ట్రలో ఇద్దరు, ఉత్తరప్రదేశ్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందినట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో 4,423 యాక్టివ్ కేసులు ఉన్నాయి.కాగా, దేశవ్యాప్తంగా కేరళలో 1,249, కర్ణాటక 1,240, మహారాష్ట్ర 914, తమిళనాడు 190, చత్తీస్‌గఢ్ – ఆంధ్రప్రదేశ్ 128 చొప్పున యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. డిసెంబర్ 5వ తేదీ కేరళలో కరోనా సబ్ వేరియంట్ జెఎన్.1 కేసు నమోదైంది. ఆ తర్వాత నుంచి కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నాయి.

## పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోంది: కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. శుక్రవారం నాడు బీఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జిలతో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ప్రజలకు లబ్ధి కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం పట్ల పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గృహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను రద్దు చేయకుండా లబ్ధిదారుల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తామని చెప్పారు. దళిత బంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడం అంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్లేనని తెలిపారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

# హస్తినలో రేవంత్ బిజీబీజీ..

## పలువురు కేంద్ర మంత్రులతో భేటీ



ఢిల్లీ: ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. శుక్రవారం రెండో రోజు న్యూఢిల్లీలో తన సమావేశాలను కొనసాగిస్తున్నారు. కాగా, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోనీ, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో సీఎంతో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఉన్నారు. ఇక.. %ఖూరాజ% చైర్మన్‌తో జరిగే సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పునరుద్ధరించే రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలపై సీఎం రేవంత్ చర్చించారు. రిక్రూట్‌మెంట్ పరీక్షల నిర్వహణలో యూపీఎస్‌సీ అవలంబిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయాల్సిందిగా రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను (మిగతా 2లో..)

## దూసుకుపోతున్న భారత్..

### సంచలన వ్యాఖ్యలు చేసిన ఐక్యరాజ్యసమితి



ఢిల్లీ: భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని ఐక్యరాజ్యసమితి ఆర్థిక రిపోర్టులో పేర్కొంది. యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ రిపోర్టు ప్రకారం.. భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతం ఉంటుందని తేలింది. భారత్ అంచనాకంటే వృద్ధి శాతం కొంత తగ్గినా.. గణనీయమైన పురోగతి సాధిస్తుందని తెలిపింది. ఉత్పత్తి, తయారీ రంగాల్లో బలమైన వృద్ధి కారణంగా భారత్ దూసుకుపోతోందని తెలిపింది. గతేడాది దేశం అధిక పెట్టుబడులను ఆకర్షించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ మౌలికసదుపాయాల ప్రాజెక్టుల్లో పురోగతి, విదేశీ కంపెనీల రాక బాగా పెరిగింది. 2023 మూడో త్రైమాసికంలో మిగతా దేశాలతో పోల్చితే భారత్ మంచి ఫలితాలను కనబరిచింది. అభివృద్ధి చెందిన దేశాలకంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు పెట్టుబడుల్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నట్లు రిపోర్టు స్పష్టం చేసింది. దక్షిణాసియాలో పెట్టుబడులకు భారత్ స్వర్గధామంగా నిలిచింది.

# ప్రజాభవన్‌లో

# ఫిర్యాదుల వెల్లువ..



హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణిలో భూవివాదాలకు సంబంధించి అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులపై బాధితులు కంప్లైంట్స్ చేస్తుండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రజావాణిలో తమ సమస్యలు చెప్పుకోవడానికి తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ప్రజలు, బాధితులు తరలి వస్తున్నారు. అయితే.. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ప్రజావాణికి డబుల్ బెడ్ రూమ్ కోసం వస్తున్న దరఖాస్తుల సంఖ్య తగ్గింది. కానీ.. భూకబ్జాలపై ఫిర్యాదులు మాత్రం వెల్లువెత్తుతూనే ఉన్నాయి. అందులోనూ రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులే భూ కబ్జాలకు పాల్పడినట్లు క్లంప్లైంట్స్‌తో ప్రజావాణికి క్యూకడుతున్నారు బాధితులు.ఎప్పటిలాగానే.. ప్రతి వారం వచ్చినట్లే పలువురు భూకబ్జా బాధితులు ప్రజాభవన్‌కు తరలివచ్చారు. ఈ సారి ఏకంగా.. మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ మంత్రి మల్లారెడ్డిపై పలువురు బాధితులు భూకబ్జా ఆరోపణలు చేశారు.

ప్రేమ్‌సాగర్‌రావు, మల్లారెడ్డి.. తమ భూములను కబ్జా చేశారంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు బాధితులు. పెద్దయెత్తున ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రజాభవన్ ముందు ఆయా నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇక.. పటాన్‌చెరు పరిధిలో 1300 మందికి సంబంధించిన 200 ఎకరాలపై గత ప్రభుత్వ పెద్దలు కన్నేశారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కొందరు స్థానికులు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే బీసీల్లోంచి 26 కులాలను ప్రభుత్వం తీసి వేసిందని ఆయా కుల సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు. అటు.. 317 జీవో కారణంగా తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులు ప్రజావాణిలో అధికారులకు మొర పెట్టుకున్నారు. మొత్తంగా.. ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు.. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS | SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## కేంద్రం ప్రభుత్వ పథకాలను ప్రజలు ఉపయోగించు కోవాలి: సర్పంచ్ దొండపాటి రుక్మిణమ్మ.

మధిర రూరల్ జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో ప్రతి గ్రామంలో కేంద్రం ప్రభుత్వం పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా



గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పరచి చైతన్య పరచాలి అని జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం ఖమ్మంపాడు గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు వికాసీత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు కొ ఆర్డినేటర్ మోదు గు ప్రభాకర్ తెలియ పరిచి నారు ఇందులో భాగంగా ఖమ్మంపాడు గ్రామ%శీ%లో సర్పంచ్ దొండపాటి రుక్మిణమ్మ అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర సభ ప్రారంభినారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు కేంద్రం ప్రభుత్వం పథకాలైన ఆయుష్మాన్ భారత్ పోస్ట్ ఆఫీస్ పథకాలు, బ్యాంకింగ్ రంగా పథకాలు ఉజ్వల్ గ్యాస్ బండ పథకాలు, పలు కేంద్రం ఇన్సూరెన్స్, ఆడపిల్ల స%శీ%రక్షణ పథకాలు,ఐసిడిఎస్ పంచాయతీ రాజ్ పథకాలు అవగాహన కలిగి ఉపయోగించు కోవాలి అని వివరించినారు. వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ గురించి వివరించినారు. సీనియర్ పోస్ట్ మాస్టర్ మువ్వా రామకృష్ణ పాల్గొన్నారు

## అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: తాసిల్దార్ వెంకటేశ్వరరావు




మధిర జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని 8,9,22 వ వార్డ్ లలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ఈ సందర్బంగా మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యా లత ,10వ వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు , 9వార్డ్ కౌన్సిలర్ మల్లాది సవిత ,8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు ,22వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ 17వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు మునిసిపల్ కమీషనర్ రమాదేవి , తాసిల్దార్ వెంకటేశ్వరరావు,మునిసిపల్ మేనేజర్ రాము,వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మేడిపల్లి, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్లో పద్మశాలీల సంఘం నూతన క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు పాల్గొని సంఘం సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం చైర్మన్ రామ నరసయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క సత్యనారయణ, ప్రధాన కార్యదర్శి గుండ్ల రవీంద్ర కుమార్, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, కోశాధికారి గజం మురళి, సభ్యులు ఆలే రమేష్, రాపోలు శేఖర్ ,భిక్షమయ్య ,చెన్న వీరేశం, వేణు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా



మేడిపల్లి, జనవరి 5 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లో చాకలి సంఘం భవనం ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ చాకలి సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగమయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి దానయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలపై..

# కాంగ్రెస్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

సూచనలు పార్టీకి స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే, ఉత్తర తెలంగాణ జిల్లాలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జహీరాబాద్, మెదక్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ చేవెళ్లలో పార్టీ కాస్త బలహీనంగా ఉంది.. కాస్త కష్టపడితే ఇక్కడ కొన్ని స్థానాలు గెలిచే అవకాశం కనిపిస్తోంది. దీంతో కొంచెం కష్టపడితే గెలిచే అవకాశం ఉ న్న స్థానాల్లో గట్టిగా పని చేస్తూ ఎక్కువ స్థానాల్లో గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. సంక్రాంతి తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన వెళ్లనున్నారు. తర్వాత పూర్తిస్థాయిలో పార్లమెంట్ ఎన్నికలపైన దృష్టి పెట్టబోతున్నారు. 17 స్థానాల్లో కనీసం 15 స్థానాలు అయినా గెలిచే విధంగా కార్యాచరణను రూపొందించబోతున్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల కోసం ఇప్పటికే అన్వేషణ మొదలైనట్టుగా తెలుస్తోంది. కొంతమంది ప్రతిపాద పేర్లతోటి పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికలకు చేయించినట్టుగానే సర్వే చేస్తున్నట్టుగా కూడా తెలుస్తోంది. సునీల్ కొనుగోలు టీం అసెంబ్లీ ఎలక్షన్స్ పనిచేసిన విధంగానే యదార్థంగా పార్లమెంట్ ఎలక్షన్స్ కూడా ఇక్కడ పని చేయబోతున్నట్లు తెలుస్తోంది. బలమైన అభ్యర్థులు లేని చోట ఇతర పార్టీల నుంచి అభ్యర్థులను తీసుకొని బరిలో దింపాలని ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఉంది.

# హస్తినలో రేవంత్ బిజీబీజీ..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కలిసే అవకాశం ఉంది. ఇక.. గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర జలవనరుల శాఖ మంత్రితోపాటు మరో ఇద్దరు మంత్రులను కలిశారు. ఇక.. ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అదేవిధంగా ఏటా జాబ్ క్యాలండర్ ఇస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ప్రభుత్వం దృష్టిసారించింది. మరోవైపు టీఎస్‌పీఎస్సీపై పలు ఆరోపణల నేపథ్యంలో చైర్మన్ జనార్ధన్ రెడ్డితోపాటు ముగ్గురు సభ్యులు రాజీనామా చేసిన విషయం విధితమే. వారి రాజీనామాలను గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు.

పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వండి... కేంద్ర జలవనరుల మంత్రికి సీఎం వినతి

పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్? ఇరిగేషన్? పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరుతూ సీఎం రేవంత్?రెడ్డి కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కూడా ఉన్నారు. ఇక.. సంక్రాంతి పండుగకు ముందే నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ నాయకత్వంతో రేవంత్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఏఐసీసీతో జరిగే ఈ సమావేశానికి కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

## గుండాల గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుండాల ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి..




భద్రాచలం జనవరి 5ప్రజాపాలన ప్రతినిధి:ఎటపాక మండలం గుండాల కాలనీలో సర్పంచ్ గుండి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, ఈ గ్రామ సభ లో బాలల గ్రామసభ, నీ ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి తెలిపారు. మహిళా గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి, వారిని ఆర్థికంగా ఏ విధంగా మన ప్రభుత్వ పథకాల ద్వారా, ఏ విధంగా లబ్ధి చేకూరింది అనే విషయాన్ని తెలియపరిచారు.



ఆర్థిక స్వాలంబన దిశగా, మహిళలను అగ్ర భాగాన నిలుపుతూ, మహిళలకు పెద్ద తాంబూలాన్ని వేసి, ఆసరా కానివ్వండి, చేయూత కానివ్వండి, అమ్మ ఒడి కానివ్వండి, అంతేకాకుండా ఈరోజు 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు కానివ్వండి, స్థానిక సంస్థల కోటాలో కూడా 50% పదవులను కట్టబెట్టినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి గారిది అని తెలియజేసినారు. తర్వాత జరిగిన జనరల్ గ్రామ సభలో జమ ఖర్చులకు సంబంధించినటువంటి లెక్కలను సెక్రటరీ వెంకటేశ్వరరావు ప్రజలకు తెలపడం జరిగింది. ప్రజలకు ఉన్న సమస్యలను గ్రామ సభ ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గొల్ల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తిపోయిన రాము, వార్డు మెంబర్ రేగలగడ్డ వీరమ్మ, పెరపల్లి స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ వ్యవస్థ, స్కూల్ విద్యార్థులు, మహిళలు, డ్వాక్రా సభ్యులు డ్వాక్రా లీడర్లు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## ఐటీడీఏ కార్యాలయంలో ఎన్ని శాఖలు ఎక్కడ ఉన్నవో చాప్టర్ బోర్డులు ఏర్పాటు చేయాలి

**అధికారులను ఆదేశించిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

భద్రాచలం జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి: ఐటీడీఏ కార్యాలయానికి కొత్తగా వచ్చే గిరిజన ప్రజలకు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు కార్యాలయంలో ఎన్ని శాఖలు ఉన్నవి, ఎక్కడెక్కడ ఉన్నవి పూర్తిస్థాయి సమాచారం తెలిసే విధంగా చార్టులు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని నూతనంగా నిర్మించిన సమావేశ మందిరమును మొదలుకొని రెండో అంతస్తు లోని విభాగాలను కింది విభాగాలను పూర్తిస్థాయిలో తిరిగి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కుటుంబాలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడానికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలను నెలకొల్పడం జరిగిందని అన్నారు. కార్యాలయానికి వచ్చే గిరిజనులకు వారికి అవసరమైన శాఖ ఎక్కడ ఉన్నది, తెలుసుకోవాలంటే శాఖల వారీగా ఇంగ్లీష్ ఆల్ఫాబెట్ ప్రకారము మరియు సీరియల్ నెంబర్ ప్రకారము మార్కింగ్లు ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన బోర్డు కార్యాలయం ఎదురుగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. అలాగే ఆ కార్యాలయం శాఖలకు వెళ్లడానికి బాణాల గుర్తులు వేయించాలని ప్రతి కార్యాలయం గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని సామానులు ఏమైనా ఉంటే పది రోజులలో పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రతి కార్యాలయం గదులు చూపరులకు కనువిందు చేసేలా అందంగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ప్రతి కార్యాలయానికి సంబంధించిన నంబర్లు ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ ఈరోజే ప్రతి శాఖకు వేయించాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయం పైన కన్స్ట్రక్షన్ అవుతున్న హాలును త్వరగా పూర్తిచేసి ఏదైనా కార్యాలయం లోని విభాగాల కొరకు ఉ పయోగించుకోవడానికి వీలు కుదురుతుందని అందుకు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఈఈకు ఆదేశించారు. పనికిరాని స్క్రాప్ 10 రోజులలో పూర్తిస్థాయిలో తొలగించే విధంగా సంబంధిత అధికారులు వారి వారి విభాగాలలో పనికి వచ్చే ఫైల్స్ అన్ని ఒకవైపు ,పనికిరానివన్నీ జాబితా తయారుచేసి త్వరగా తీసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,ఏడి అగ్రికల్చర్ భాస్కర్ ,హెచ్ఎన్టిసి అశోక్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




కుత్బుల్లాపూర్, (ప్రజా పాలన) : జగద్గిరిగుట్ట డివిజన్ లోని విశ్వకర్మ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట డివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు. బిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు మల్లేష్ గౌడ్, విట్టల్ ముదిరాజ్, దాసు, బాలు,విఘ్నేష్ ,సంపత్ రెడ్డి,రాజు,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు బాల బ్రహ్మాచారి, రాజు చారి, కిషోర్ చారి, రవీంద్ర చారి, మల్లేష్ చారి, కమలాకర్ చారి, మల్లా చారి,బిక్షపతి చారి, రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దైవారాధనతో చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుంది

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజా పాలన ) : దైవారాధనతో మానసిక ప్రశాంతత చేకూరడంతో చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి దుందిగల్ లో వీర మల్లు కుమ్మరి సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మిద్దె మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ వాతావరణంలోని మార్పులతో సోకే మహమ్మారుల నుంచి ప్రజలను కాపాడే చల్లని దైవం మైసమ్మ తల్లి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, జక్కుల క్రిష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, ఆనంద్, శ్రీనివాస్ గౌడ్, కొమురయ్య యాదవ్, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, గోపాల్ రెడ్డి, ఎక్స్ యంపిటిసి బండారి మహేష్ , స్థానిక నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్




ఖమ్మం జనవరి 05ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం పోలీస్ కమిషనర్ గా సునీల్ దత్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సిపి విష్ణు ఎస్ వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2014 బ్యాచ్కు చెందిన సునీల్ దత్ ప్రస్తుతం హైదరాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిసిపి గా విధులు నిర్వహిస్తూ ఖమ్మం సిటీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిపి విష్ణు ఎస్ వారియర్ నుంచి ఒకరికొకరు కార్యచరణం చేసుకొని నూతన శుభాకాంక్షలు తెలుపుకొని పోలీస్ కమిషనర్ గా సునీల్ దత్ బాధ్యతలు స్వీకరించారు.

## నూతనంగా నియమితులైన సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ను కలిసిన వైరా ఎమ్మెల్యే

వైరా జనవరి 05ప్రజాపాలన ప్రతినిధి: వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హైదరాబాద్ సింగరేణి కార్యాలయం లో నూతనంగా నియమితులైన సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలు వాతో సన్మానించి నూతన సంవ త్సరం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి సంస్థ సీఎం డి బలరాం నాయక్ తో వైరా నియోజకవర్గంలోనే సింగరేణి మండలం గా పేరు పొందిన సింగరేణి సంస్థకు ఇల్లందు ఏరియాకు అతి దగ్గరలో ఉన్న సింగరేణి మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. బొగ్గు పుట్టినిల్లు అయిన సింగరేణిని గత అధికారులు మరిచిపోయారని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగరేణి మండలంలో జరగబోయే ఆవిర్భావం జరపాలని కోరారని తెలిపారు. అనంతరం బలరాం నాయక్ నూతన శుభాకాంక్షలు తెలుపుతూ సమస్యలపై సానుకూలంగా స్పందించారని అన్నారు.

# కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్ల బాట

వరంగల్, జనవరి 5, ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై గురి పెట్టింది. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లకు ఎర వేయడంతో ఒక్కరొక్కరు హస్తం గూటికి ధారపడుతున్నారు. తాజాగా వరంగల్ పశ్చిమ నియోజవర్గానికి చెందిన ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పలువురు ముఖ్య నేతలు కారు దిగి కాంగ్రెస్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చారు. వరంగల్ కార్పొరేషన్ లో.. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధికంగా 48 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 10 స్థానాలు గెలిచి రెండో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్ 7 సీట్లు గెలుచుకుని మూడో స్థానంలో నిలిచింది. స్వతంత్రులు ఒకటి గెలిచారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ కార్పొరేటర్లపై గురి పెట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరగా, మరో 15 మంది కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజక వర్గాలకు చెందిన కార్పొరేటర్లు హస్తం గూటికి చేరిన వారిలో ఉన్నారు. బీజేపీ నుంచి సైతం ఇద్దరు కార్పొరేటర్లు చేరారు. వరంగల్ తూర్పు నుంచి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలుస్తోందిఇంకా ఎంతమంది కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ లిస్టులో ఉన్నారు..? జీడబ్ల్యూఎంసీ మేయర్ పీఠం స్వాధీనం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ ఎంత..? అవిశ్వాసం సాధ్యమేనా..దీంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ గురి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే చుట్టుపక్కల మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలతో కుర్చీలు హస్తం వశం అవుతుండగా, రాష్ట్రంలో కీలకమైన గ్రేటర్ మేయర్ సీటుపై మూడు రంగుల జెండాను ఎత్తాలని కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే గ్రేటర్ మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



వరంగల్ పశ్చిమ నియజక వర్గానికి చెందిన ఆరుగురు బీఆర్ఎస్ కార్పోరేటర్లు, ఐదుగురు మాజీ కార్పరేటర్లు, పలువురు ముఖ్య నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో గ్రేటర్ వరంగల్‌లో పట్టు సారిస్తోంది కాంగ్రెస్. ఈ నేపథ్యంలోనే జీడబ్ల్యూఎంసీ మేయర్ పీఠం దక్కించు కోవడం కోసం గతవారం రోజులుగా వరంగల్ పశ్చిమ ఓఎం, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న మంతనాలు ఫలించాయి. ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..నాయిని రాజేందర్ రెడ్డి ఆపరేషన్ సక్సెస్ అవడంతో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట లోనూ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టారు. ఇప్పటికే ఎనిమిది మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో మంత్రి కొండా సురేఖ, కొండా మురళి మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. రేపో మాపో వారు కూడా కొండా మురళి నేతృత్వం లో కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారని సమాచారం. ఇక వర్ధన్నపేట నియోజక వర్గం పరిధిలో నలుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి చేరడానికి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే ఐఖీ నాగరాజు వారితో మంతనాలు జరుపుకుంటున్నారు. రేపోమాపో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కాబోతున్నట్లు సమాచారం..ఈ క్రమంలోనే అవిశ్వాసం ప్రవేశపెట్టి గ్రేటర్ వరంగల్ మేయర్, డిప్యూటీ మేయర్ పీఠం కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పావులు కదుపుతోంది. అయితే జీడబ్ల్యూఎంసీ లో ఎవరి బలమేంతా..? బలగమెంతా..? అవిశ్వాసానికి ఆస్కారం ఉందా అనే చర్చ జరుగుతుంది. జీడబ్ల్యూఎంసీ లో మొత్తం 66 డివిజన్లు ఉండగా వాటిలో 51స్థానాల్లో బీఆర్ఎస్, 9 స్థానాల్లో బీజేపీ, 4 స్థానాల్లో కాంగ్రెస్, 2 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు కార్పొరేటర్లుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం హనుమకొండ కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ కార్పొరేటర్ల సంఖ్య 10కి చేరింది. మరో 12 మంది చేరికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు మంతనాలు జరుగుతున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల సంఖ్య 22 కు చేరుతుంది.అయితే కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం పెట్టినా నెగ్గే పరిస్థితి లేదు. మెజారిటీ ఫిగర్ ప్రకారం 34 మంది సభ్యుల మద్దతు ఉంటేనే మేయర్ పీఠం దక్కుతుంది. ప్రస్తుతం ఆరుగురు కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా బీఆర్ఎస్ సభ్యుల సంఖ్య 45 కు చేరింది. ఇప్పుడున్న వారు చేజారిపోకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం, మేయర్, డిప్యూటీ మేయర్ , మాజీ ఎమ్మెల్యేలు వారితో మంతనాలు మొదలు పెట్టారు. బుజ్జగింపులతో ఓదార్చుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు జీడబ్ల్యూఎంసీ లో రగిలిన ముసలం హాట్ హాట్ చర్చ కు దారితీస్తుంది.. మరి బీఆర్ఎస్ మంతనాలు ఫలిస్తాయా..? లేక కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్ అవుతుందో వేచి చూడాలి..!

## కొత్తూరు వద్ద బస్సు, లారీ ఢీ

### ఒకరి మృతి,మరో నలుగురికి గాయాలు

తిరుపతి : తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఛత్తీస్గఢ్ నుండి తిరుమలకు వెళ్తున్న బస్సును ఎదురుగా వచ్చిన లారీ ఢీ కొంది. ఈ ప్రమాదం లో బస్సు డ్రైవర్ ఘటనా స్థలం లోనే మరణించగా, లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న మరో నలుగు ప్రయాణికులకు కూడా గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి

హైదరాబాద్ : నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి పాపన్న గూడా చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న తండ్రి కొడుకుని టిప్పర్ ఢీకొంది. కుత్బుల్లాపూర్ కి కుమార్, కొడుకు ప్రదీప్ అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద సమయంలో టిప్పర్ క్యాబిన్ భాగంలో మంటలు చెలరేగి టిప్పర్ ముందుభాగం పూర్తి దగ్ధం అయింది. టిప్పర్ డ్రైవర్ పరారీలో వున్నాడు. తండ్రి కొడుకు మృతి చెందడంతో కుత్బుల్లాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వణికిస్తున్న చలి



న్యూఢిల్లీ, జనవరి 5,: దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం ఉదయం అత్యల్పంగా 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఢిల్లీతోపాటు పంజాబ్, రాజస్థాన్, హర్యానా, యూపీలో పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఉదయం, రాత్రి వేళల్లో అయితే జనం ఇంటి నుంచి బయట కాలు పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. చలి, పొగమంచు కారణంగా రైళ్లు, విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పలు రైళ్లు, విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇదిలావుంటే రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. తీవ్రమైన చలి, పొగమంచు కారణంగా వారణాసిలో ఇప్పటికే జనవరి 6 వరకు స్కూళ్లకు సెలవు ప్రకటించగా.. తాజాగా లక్నో జిల్లాలో కూడా స్కూళ్లను మూసేశారు. ఒకటి నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు ఈ నెల 6 వరకు సెలవులు ప్రకటించారు. అయితే 9 నుంచి 12 వరకు చదువుతున్న పిల్లలకు సెలవులు ఇవ్వకపోయినా టైమింగ్స్‌లో మార్పులు చేశారు. వారికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు క్లాసులు ఉంటాయి.

# ఇండియన్ రైల్వే సూపర్ యాప్

ముంబై, జనవరి 5, ప్రపంచంలో అతి పెద్ద రైల్వే నెట్‌వర్క్‌లో ఇండియన్ రైల్వే ఒకటి నిత్యం కోట్లా మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది. అంతే కాదు ప్రతి రోజు దేశంలోని నలుమూలకు సరుకు రవాణా చేస్తుంది. ఇండియన్ రైల్వేకు సంబంధించి అనేక యాప్ లు ఉన్నాయి. ఒక్కో అవసరానికి ఒక్కో యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి వస్తుంది. అయితే ఆ అవసరం లేకుండా రైలు ప్రయాణికులకు ఇండియన్ రైల్వే నుంచి ఓ సూపర్ గుడ్ న్యూస్. త్వరలో సూపర్ యాప్ తెచ్చేందుకు రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఓ సూపర్ యాప్‌ను రూపొందించే పనిలో ఉంది. ఇది అందుబాటులోకి వస్తే ట్రైన్ టికెట్ బుకింగ్, ఫుడ్ డెలివరీ, పీఎన్ఆర్ స్టేటస్, ట్రైన్ రన్నింగ్ స్టేటస్ సహా, అన్ని రకాల రైల్వే సేవలు ఒకే చోట లభిస్తాయి. ప్రస్తుతం రైల్వే టికెట్ల బుకింగ్ కోసం 'ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్' యాప్‌ను కోట్లాది మంది ఉపయోగిస్తున్నారు. ఇదే కాకుండా యూటీఎస్, రైల్ మదద్ యాప్‌లను కూడా వేలాది మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. సీట్ కన్ఫర్మేషన్ కోసం ఉపయోగించే పీఎన్ఆర్ స్టేటస్, ట్రైన్ రన్నింగ్ స్టేటస్ తెలుసుకోవడానికి ఇతర యాపులు ఉన్నాయి. వీటన్నిటిని ఉపయోగించాలంటే ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ సమస్యలు అన్ని పరిష్కరించేందుకు ఇండియన్ రైల్వే ప్రయత్నాలు మొదలు పెట్టింది. సూపర్ యాప్ అందుబాటులోకి వచ్చిన తరువాత, వీటితో పని ఉండదు. ఐఆర్‌సీటీసీ అందించే ఫ్లైట్ టికెట్ బుకింగ్, ఫుడ్ డెలివరీ లాంటి సేవలు కూడా ఇందులోనే లభించనున్నాయి. ప్రస్తుతం రైల్వే టికెట్ల బుకింగ్ కోసం 'రైల్ కనెక్ట్' యాప్ అందుబాటులో ఉంది. లక్షలాది మంది ఈ యాప్ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇది కాకుండా యూటీఎస్, రైల్ మదద్ యాప్లను కూడా వేలాది మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. అయితే సూపర్ యాప్ అందుబాటులోకి వచ్చిన తరువాత, వీటితో పని ఉండదు. అంతేకాదు, ఐఆర్‌సీటీసీ అందించే ఫ్లైట్ టికెట్ బుకింగ్, ఫుడ్ డెలివరీ లాంటి సేవలు కూడా ఇందులోనే లభించనున్నాయి. రైల్వే సేవలు అన్నింటినీ ఒకే వేదికపైకి తెచ్చేందుకు ఇండియన్ రైల్వే ఓ సూపర్ యాప్‌ను రూపొందించే పనిలో ఉంది. రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఈ సూపర్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా అన్ని రకాల సేవలను ఒకే చోట అందించవచ్చు. ఇందుకోసం రైల్వే శాఖ రూ.90 కోట్లు వరకు ఖర్చు చేస్తోంది. ఈ సూపర్ యాప్ అందుబాటులోకి వస్తే రైలు ప్రయాణికులకు ఇప్పుడు ఉన్న వివిధ ట్రైన్ సర్వీస్ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకునే ఇబ్బంది తప్పుతుందని, ఇకపై రైల్వేకు చెందిన అన్ని సర్వీసులు ఒకే చోట లభిస్తాయని రైల్వే వర్గాలు తెలిపాయి. యాప్ రూపకల్పన కోసం రైల్వే శాఖ యూజర్ల ఫీడ్‌బ్యాక్ తీసుకుంటోంది. అయితే ఈ సూపర్ యాప్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత లేదు

# నిజామాబాద్ కోసం ఎత్తులు




నిజామాబాద్, జనవరి 5, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం.. అక్కడ గెలిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందనే కొంత కాలంగా ఉన్న సెంటిమెంట్. అందుకే నిజామాబాద్ లోక్‌సభ స్థానంపై హస్తం పార్టీ ఫోకస్ పెంచింది. బలమైన అభ్యర్థిని పోటీకి పెట్టాలని ఆ పార్టీ అభ్యర్థి అన్వేషణలో ఉంది. అయితే ఆ బలమైన అభ్యర్థి తామేనంటూ.. ఇందూరు జిల్లా నేతలతో పాటు జగిత్యాల జిల్లా నాయకులు టికెట్ కోసం పోటీ పడుతున్నారట. ఇలా ఇప్పటి వరకు అరడజన్ మంది ఆ సీటుపై కన్నేశారట. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, తెలంగాణ నుంచి ఆ పార్టీ అధినేత్రి సోనియా పోటీ చేసే అవకాశం ఉండటంతో.. జాక్ పాట్ తగులుతుందని ఆశపడుతున్నారట సదరు నేతలు. దీంతో నేనంటే నేను బలమైన నాయకున్ని అంటూ క్యూ కడుతున్నారట. ఓ వైపు ఎమ్మెల్సీ పదవిపై కన్నేసిన నేతలు.. మరోవైపు త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సై అంటున్నారట. ఇలా జిల్లా నుంచి అరడజన్ కు పైగా నేతలు ఆశావాహులుగా తయారయ్యారట. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సర్వేల ఆధారంగా టికెట్లు ఇచ్చిన నేతలు.. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికలోనూ అచితూచి నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.నిజామాబాద్ పార్లమెంట్ బరిలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత, బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ అర్వింద్ పోటీ దాదాపుగా ఖరారైందట. కాంగ్రెస్ నుంచి జవవరి నెలలో అభ్యర్థిని ప్రకటించే ఛాన్స్ ఉందని హస్తం పార్టీలో టాక్ నడుస్తోంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థిగా తమ పేరు పరిశీలించాలని బాల్కొండ నుంచి పోటీ చేసిన ఓటమి పాలైన ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్ రెడ్డి, పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, అర్బన్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ మేయర్ డి. సంజయ్, రూరల్ టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి టికెట్ ఆశిస్తున్నారట. వీరితో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను నిజామాబాద్ లోక్ సభకు పోటీ చేయిస్తే ఎలా ఉంటుందని అధిష్ఠానం ఆలోచన చేస్తుందట.ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. ముందస్తు ప్రయత్నాలు మొదలు పెట్టారట హస్తం పార్టీ నేతలు. నిజామాబాద్ ఎంపీ స్దానం ఒకప్పుడు కాంగ్రెస్ ఖాతాలో ఉండగా.. ఆ తర్వాత బీఆర్ఎస్ ఇప్పుడు బీజేపీ ఖాతాలో చేరిందట. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో.. పూర్వ వైభవం సాధించాలని ఆ పార్టీ ఉవ్విళ్లూరుతుంది. ఇక్కడ గెలిస్తే.. జాతీయ స్దాయలో ఓ వెలుగు వెలిగిపోవచ్చని నేతలు నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీకి సై అంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గంపడుతుండటంతో రాజకీయాలు మరో హీట్‌ను పెంచాయి. జనవరి నెలలో నిజామాబాద్ లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసే వారు ఎవరో తేలిపోనుందని పార్టీ వర్గాల టాక్. దీంతో ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నం అయ్యారు. ఆశావాహుల్లో ఆ గెలుపు గుర్రం ఎవరో తేలాలంటే.. మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే..

## కొత్తపల్లిలో దారుణం...

### ప్రేమోన్మాది దాడిలో యువతికి గాయాలు

### అప్రమత్తత తో తప్పిన ప్రాణాపాయం...

### పారిపోయిన నిందితుడు



కరీనంగర్ : కరీంనగర్ శివారు కొత్తపల్లి పట్టణంలో ఓ ప్రేమ పేరుతో ఘాతుకానికి పాల్పడ్డాడు. ఎన్ని సార్లు కోరినా తనను ప్రేమించడం లేదని తన ఎదురింటి యువతిపై బ్లేడ్తో దాడి చేశాడు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న 24 ఏళ్ల యువతి కావ్య శ్రీ (25 )ని ఇంటి ఎదురుగా ఉండే బొద్దుల సాయి గత మూడు నాలుగేళ్లుగా ప్రేమిస్తున్నాని వెంటపడుతున్నాడు. సదరు విషయం యువతి తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో పంచాయతీ పెట్టి యువకుణ్ని హెచ్చరించారు. అయితే కొద్ది కాలం పాటు మౌనంగా ఉన్న సాయి అమ్మాయిని తాను తప్ప ఎవరూ పెళ్లి చేసుకోకూడదు అంటూ పలుమార్లు సన్నిహితుల వద్ద వాదనకు దిగాడు. ఇదే విషయంపై అమ్మాయి తండ్రికి సైతం ఫోన్లో మెసేజ్ పంపిస్తూ ఉండేవాడు.. అయితే అటువైపు నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో అధర్ చూసిన సాయి కావ్య శ్రీ పై దాడికి దిగగా అరుపులు కేకలు విన్న చుట్టుపక్కల వారు సమయానికి స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. గాయపడ్డ యువతిని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు నిందితుల కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపులు చేపట్టారు.

## ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తాం

### మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు



మధిర రూరల్ జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్కూరు గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించటం ప్రారంభమైంది మధిర మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా దారా బాలరాజు మాట్లాడుతూఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. పదేళ్ల తర్వాత డిసెంబర్ 3న నిజమైన తెలంగాణ వచ్చిందని ప్రజలు భావిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి వంటి పేదల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చామని ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పేదలను సంపన్నులను చేస్తాయని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షల వరకు పెంచి ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు, ప్రజలు కోరి తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం యూత్ నాయకులు లిచైతన్యలి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు లిఅంకె వేలాద్రి, కే వీరయ్య, లాజరు, మేలుగు వెంకటేశ్వర్లు జయప్రకాష్‌లి మొదలవారు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 06, జనవరి 2024

## మోదీ హ్యాట్రిక్‌ను అడ్డుకోవడమెలా?

నరేంద్ర మోదీ అజేయుడా? వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకోకుండా భారతీయ జనతా పార్టీని నిలవరించడం సాధ్యం కాదా? ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ సీట్లను గెలుచుకోకుండా 2024 సార్వత్రిక ఎన్నికలలో అధికార పక్షాన్ని విజయవంతంగా అడ్డుకునే వ్యూహం ఏదైనా ఉన్నదా? నరేంద్ర మోదీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమనే నిశ్చిత అభిప్రాయాన్ని ఇప్పటికే చాలా మంది రాజకీయ పరిశీలకులు, స్వతంత్ర విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్ష నాయకుల గురించి చెప్పేదేముంది? వారితో వ్యక్తిగతంగా సంభాషించండి, తమ మనసులో మాట స్పష్టంగా చెబుతారు : మోదీ హ్యాట్రిక్ నిశ్చితం. ఈ వ్యక్తావ్యక్త అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నాను. చివరి నిమిషంలో ఏదో అద్భుతం జరుగుతుందనే నమ్మకంతో కాదు సుమా. ఇటీవల మూడు ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తిరుగులేని విజయాన్ని, ప్రధాని మోదీకి అచంచల ప్రజాదరణ ఉందని ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడవుతున్న విషయాన్నికూడా నేనేమీ ఉపేక్షించడం లేదు. ప్రతిపక్ష కూటమి 'ఇండియా' ఘనవిజయం సాధించగలదని, బీజేపీకి ఘోర పరాజయం అనివార్యమని సునిశ్చితంగా విశ్వసించేందుకు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలుగానీ, ప్రస్తుత సందర్భంలో వివిధ సర్వేలు వెల్లడిస్తున్న వాస్తవాలు గానీ మనకు ఏ మాత్రం ఆస్కారమివ్వడం లేదు. అదే సమయంలో, వచ్చే వేసవిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో 273 సీట్లు (ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ) స్వాయత్తం చేసుకోకుండా బీజేపీని అడ్డుకోవడం సాధ్యమే అన్న అంశాన్ని కూడా అవి కొట్టివేయడం లేదు. ప్రతిపక్షానికి ఒక వినూత్న వ్యూహం ఉండి, దానిని పటిష్ఠంగా అమలుపరిచేందుకు పరిపూర్ణ రాజకీయ సంకల్పం ఉంటే బీజేపీ మరోసారి కేంద్రంలో అధికారానికి రాకుండా అడ్డుకోవడం సుసాధ్యమేనని స్పష్టంగా చెప్పవచ్చు. ఆ వ్యూహం ఎలా ఉండాలి? 2024 సార్వత్రిక సమరాన్ని మూడు యుద్ధ క్షేత్రాలుగా పరిగణనలోకి తీసుకోవల్సి ఉన్నది. అవి: ప్రాథమిక లేదా ప్రధానబీ గౌణ లేదా అప్రధానబీ యుద్ధక్షేత్రం. ఈ మూడు విభిన్న యుద్ధ క్షేత్రాలలో విజయానికి అవసరమైన వేర్వేరు ఎత్తుగడలు రూపొందించుకోవడం తప్పనిసరి అన్నది ఈ వ్యూహపు మౌలిక భావన. తొలుత మూడో యుద్ధ రంగంపై మన దృష్టిని సారిద్దాం. బీజేపీకి విజయావకాశాలు లేని, కనీసం పోటీ ప్రధానంగా ఉండే రెండు ప్రత్యర్థి పార్టీలలో ఒకటిగా లేని రాష్ట్రాలు ఈ మూడో యుద్ధ రంగం పరిధిలోకి వస్తాయి. ఇది దక్షిణ భారతావని అని మరి చెప్పనవసరం లేదు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్. ఇప్పుడు వీటితో పాటు తెలంగాణను కూడా చేర్చవచ్చు. అలాగే పంజాబ్, కశ్మీర్, మిజోరం, నాగాలాండ్ కూడా. ఈ ఎనిమిది రాష్ట్రాలలో మొత్తం 120 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2019లో జాతీయ అధికార పక్షం ఈ 120లో కేవలం 6 స్థానాలను మాత్రమే గెలుచుకున్నది తెలంగాణ నుంచి 4, పంజాబ్ నుంచి 2. పంజాబ్‌లో అకాలీదళ్‌తోనూ, తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితితో లోపాయికారీ పొత్తు ఏమైనా ఉంటే తప్ప, సాధారణ పరిస్థితులలో ఈ 6 సీట్లనూ బీజేపీ 2024లో నిలబెట్టుకోవడం అసాధ్యం. 'ఇండియా' కూటమి ఈ రాష్ట్రాలలో అనుసరించాల్సిన ప్రధాన వ్యూహం బీజేపీని అడ్డుకోవడమే. ప్రస్తుత ఆరు స్థానాలతో పాటు, బీజేపీ కైవసం చేసుకోదలిచిన తిరువనంతపురం (కేరళ), కన్యాకుమారి, కోయంబత్తూరు (తమిళనాడు) మొదలైన నియోజకవర్గాలలో అధికార పక్షాన్ని గట్టిగా ఎదుర్కోవడమే ప్రతిపక్ష కూటమి ప్రధాన వ్యూహంగా ఉండి తీరాలి. 'ఇండియా' భాగస్వామ్య పక్షాలు, పౌర సమాజమూ ఈ నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అవసరమైతే భాగస్వామ్య పక్షాల మధ్య ఓట్ల బదిలీ జరగాలి. తద్వారా బీజేపీని ప్రస్తుత స్థానాలకు మాత్రమే పరిమితం చేయడం సుసాధ్యమవుతుంది. మరి కొంచెం కష్టపడితే, అదృష్టం కూడా కలిసివస్తే ఈ ఎనిమిది రాష్ట్రాల యుద్ధ రంగంలో బీజేపీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చేయవచ్చు. 223 లోక్‌సభా నియోజకవర్గాలు ఉన్న రాష్ట్రాలు రెండో యుద్ధరంగం పరిధిలోకి వస్తాయి. ఇవి ప్రధానంగా హిందీ భాషా ప్రాంతాలు. ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, రాజస్థాన్ మొదలైన రాష్ట్రాలలో బీజేపీ ఒక ప్రబల శక్తిగా ఉన్నదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వచ్చే మూడు నెలల వ్యవధిలో ఆ రాష్ట్రాలలో ఆ పార్టీని పరాజితను చేయడం చాలా చాలా కష్టమైన పని. వీటికి తోడు గుజరాత్, అసోంతో పాటు త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ లాంటి చిన్న రాష్ట్రాలు కూడా ఈ అప్రధాన యుద్ధ రంగంలోకే వస్తాయి. 2019 సార్వత్రిక సమరంలో ఈ 223 స్థానాలలో 190 బీజేపీకి కైవసమయ్యాయి. ఈ రాష్ట్రాలలో సాధించిన తిరుగులేని విజయాలే బీజేపీని అజేయ శక్తిగా నిలబెడుతున్నాయి. రాబోయే సార్వత్రిక ఎన్నికలలోనూ ఈ రాష్ట్రాలలో అధికార పక్షం ఘన విజయాలు సాధించడం ఖాయమని ప్రతీ ఒక్కరూ నిశ్చితంగా భావిస్తున్నారు. అయితే లోక్‌సభలో తన మెజారిటీని పూర్తిగా నిలబెట్టుకునేందుకు ఈ రాష్ట్రాలలోని సీట్లు అన్నిటినీ బీజేపీ గెలుచుకోవల్సిన అవసరముందని కొంత మంది విశ్లేషకులు తెగేసి చెప్పుతున్నారు. ఇదిగో, ఇక్కడే ప్రతిపక్ష కూటమికి జయపతాకను ఎగురవేసేందుకు ఒక స్పష్టమైన అవకాశమున్నది. 'ఇండియా' కూటమి ఏమి చెయ్యాలి? ఈ రాష్ట్రాలలో బీజేపీని 'ఓడించడానికి' ప్రయత్నించే బదులు ఆ పార్టీ స్థానాలను సాధ్యమైనంతగా తగ్గించేందుకు పూనుకోవాలి. ఎంపిక చేసిన ప్రాంతాలలో బీజేపీ తన ప్రస్తుత సీట్లను మళ్లీ గెలుచుకోకుండా చూడాలి. గుజరాత్‌నే తీసుకోండి. ఆ రాష్ట్రం బీజేపీకి కంచుకోట. అక్కడ 4 సీట్లను, ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాలలో కైవసం చేసుకోవడాన్ని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకోవాలి. రాజస్థాన్ ఆగ్నేయ ప్రాంతాలలో అరడజన్ సీట్లలో విజయం సాధించేందుకు కాంగ్రెస్‌కు అవకాశాలున్నాయి. భారతీయ ఆదివాసీ పార్టీతో పొత్తు పెట్టుకుంటే రాజస్థాన్ దక్షిణ జిల్లాల్లో రెండు సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలదు. దళితుల ఓబీసీల ప్రాబల్యమున్న మధ్యప్రదేశ్ ఉత్తర ప్రాంతాలలో కూడా కాంగ్రెస్‌కు ఇటువంటి విజయాలు దక్కే అవకాశమున్నది. బీజేపీ ఓటు బ్యాంకును స్వాధీనం చేసుకోవలసిన అవసరం కాంగ్రెస్‌కు లేదు. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో తనకు లభించిన ఓట్లను ఎటువంటి మినహాయింపు లేకుండా కాపాడుకోవలసిన అవసరం కాంగ్రెస్‌కు ఎంతైనా ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సమరం చాలా క్లిష్టంగా ఉంటుంది. అయినప్పటికీ సమాజ్ వాది పార్టీ రాష్ట్రీయ లోక్‌దళ్ కాంగ్రెస్.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# మూఢవిశ్వాసాలు అభివృద్ధికి ఆటంకం !

మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధులేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం- ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే-మత పిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరికుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు-అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డివాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది! దేవుడు ఉంటే పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న రక్తపాతాన్ని, నరమేధాన్ని ఆపలేదు ఎందుకూ? తమ కుమారులు కొట్టుకుని చావడం దేవుడికి ఇష్టమా? యుద్ధం జరగడంలో గానీ శాంతి స్థాపనలో గానీ దేవుడి ప్రమేయం ఉండదని తెలుసుకోవాలి. దేవుడు లేడన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోలేనంత కాలం, తమ సమస్యలు తావే పరిష్కరించుకోవాలని తెలుసుకోలేనంత కాలం, 'మనుషుల్లో స్థాయీ భేదాలు లేవు, అందరిదీ ఒకే జాతి'- అని గ్రహించనంత కాలం-ప్రపంచంలో ఈ నరమేధం జరుగుతూనే ఉంటుంది. అందువల్ల మూఢ నమ్మకాలను పాటించే వారిని, ప్రచారం చేసే వారిని ఆయా మతాల సంబంధీకులు నిర్దాక్షిణ్యంగా తమ తమ మతాల నుండి బహిష్కరించాలి. అప్పుడు గానీ మతాల మీద ప్రజలకు నమ్మకం కలగదు. అప్పుడే అవి నిజమైన మతాలు అవుతాయి. లేదా చిల్లర మతాలుగా మిగిలిపోతాయి. ఈ పని చేయాల్సింది మన భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని నిలుపుకోవడానికే! మరి మతాలే అంధవిశ్వాసాల్ని వ్యాప్తి చేస్తుంటే ఏం చేయాలి? తప్పదు-మతాల్నే త్యజించాలి. ఇంతకీ మతాలెందుకు ఏర్పడ్డాయి? అవి ఎవరి కోసం పని చేస్తున్నాయో వాటి అంతరార్థం ఏమిటో చూడండి. పురుషుడు పురుషుడి కోసం ఏర్పాటు చేసుకున్నదే మతం. వేర్వేరు మతాల్లో స్త్రీ పురుషులకు ఉన్న విలువ ఏ పాటిదో చూడండి. క్రైస్తవం ప్రకారం పురుషుడికి ఉన్న విలువలో స్త్రీ విలువ అరవై శాతమే-అని లివిటికస్ 27-3-7 చెపుతోంది. ఇస్లాం ప్రకారం (4-24) అంతకు ముందే వివాహమైన స్త్రీలను పురుషులు పెళ్ళి చేసుకోరాదు. బానిసలైతేనో లేక యుద్ధంలో గెలుచుకున్న వారైతేనో చేసుకోవచ్చు. హిందూ మతం ప్రకారం (తిన్న-9/93) పురుషులు 24-30 ఏళ్ళ వయసులో 8-12 ఏళ్లున్న బాలికల్ని పెళ్లి చేసుకోవాలని మనుస్మృతి చెప్తోంది. జుడాయిజం (తల్‌మడ్) స్త్రీ-



అనుభవిస్తూ ఆనందించాల్సిన ఒక తిత్తి (వస్తువు). జైనమతం లోని దిగంబర శాఖ ప్రకారం స్త్రీలు తమ తదుపరి జన్మలో పురుషుడిగా పుడితే గాని, నిర్వాణ స్థాయికి చేరుకోరు! మార్పులు చెందుతూ వచ్చిన ఒక బుద్ధ శాఖ ప్రకారం-పురుష భిక్షులకన్నా, స్త్రీ సన్యాసులకు నిబంధనలు ఎక్కువ! జీవితంలో విఫలమైన, పురుషులు-తర్వాతి జన్మలో స్త్రీలుగా పుడతారు. తమకు పనికొచ్చేది ఏది ఉన్నా వెంటనే దాన్ని తమ మతంలో విలీనం చేసుకోవడం బ్రాహ్మణిజానికి అలవాటు. ఇది శతాబ్దాలుగా జరుగుతూ ఉన్న విషయమే. బుద్ధుడి విగ్రహాలు మార్చి, హిందూ దేవతా విగ్రహాలుగా మార్చుకోవడం లోగడ చూశాం. ఇప్పుడు మరిన్ని కొత్త ప్రయత్నాలు జరుగు తున్నాయి. అంబేద్కర్ రెండో భార్య సవిత బ్రాహ్మణ మహిళ కావడం వల్ల, అంబేద్కర్ బ్రాహ్మణులకు ఇంటి అల్లుడు అని, ఆయనను మేము తగు రీతిలో గౌరవించుకుంటూనే ఉంటామని తిరుపతి బ్రాహ్మణ సంఘం నాయకులు రాఘవన్ అజరు కుమార్-ప్రమీలమ్మల ఆధ్వర్యంలో తిరుపతి పట్టణంలో తొలిసారి అంబేద్కర్ 127 వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. స్వార్థపరులైన కొందరు రాజకీయ నాయకులు అంబేద్కర్‌కు బ్రాహ్మణ సంఘాలకు మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని-అన్నారు. అంబేద్కర్ పై చదువుల కోసం ఆనాడు ఓ బ్రాహ్మణుడు తన ఇంటిని అమ్మి ఆయన్ను విదేశాలకు పంపారనీ.. ఆ వ్యక్తిని అంబేద్కర్ గురువుగా భావించే వారనీ అన్నారు. నిజమే కావచ్చు- కానీ, వైదిక/హిందూ-మతవాదులు, మనువాదులు చేసిన దాష్టీకం గురించి అంబేద్కర్ ఎన్నో రచనలు చేశారు. ఎన్నో ప్రసంగాలు చేశారు. చివరకు ఆయన హిందూ మతాన్ని వదిలి, బౌద్ధం స్వీకరించారు. బుద్ధుణ్ణి హిందూ మతంలో కలుపుకున్నట్లు, దశావతారాల్లో ఒకడిగా చేసుకున్నట్లు-ముస్లిం అయిన సాయిబాబాను హిందూ దేవుడిగా ఆరాధిస్తున్నట్టు రేపు అంబేద్కర్‌ను కూడా దేవుణ్ణి చేసే ప్రమాదం ఉంది. మనిషిని మనిషిగా ఉండనివ్వండి రా బాబూ-మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ పొట్ట కూటి కోసం ఎందుకు మనుషుల్ని దేవుళ్ళుగా చేస్తారూ? ఇక్కడ బ్రాహ్మణులను గురించి డా.బి.ఆర్.అంబేద్కర్ ఏమన్నారో చూద్దాం- "బ్రాహ్మణుడికి మతం వల్ల ఉపాధి లభిస్తుంది. కాబట్టి అతను మతం గురించే గొప్పగా మాట్లాడుతాడు. దళితులకు రాజ్యాంగం వల్ల ఉపాధి లభిస్తుంది కాబట్టి వాళ్ళు రాజ్యాంగం గొప్పతనం గురించే మాట్లాడాలి. మతం గొప్పతనం గురించి కాదు-రాజ్యాంగాన్ని నమ్ముకుంటే నిన్ను చెప్రాసి నుంచి రాష్ట్రపతిని చేస్తుంది. ఒక వేళ దళితులు మతాన్ని నమ్ముకుంటే అది మళ్లీ వాళ్లను అంటరాని వాళ్లుగా- శూద్రులుగా, నిరక్షరాస్యులుగా, బానిసలుగా చేస్తుంది". మనువాదుల వల్ల, వారి కొమ్ముకాస్తున్న బహుజనుల వల్ల సమకాలీనంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. మనిషి కేంద్రంగా, రాజ్యాంగం కేంద్రంగా నిర్ణయాలు, ఆచరణలూ ఉండి ఉంటే, దేశంలో పరిస్థితి మరో రకంగా ఉండి ఉండేది. స్వాతంత్ర్య సమరంలో ముందు నిలిచిన గాంధీజీయే, మతం విషయంలో మనువాదులను అనుసరించాడు. జస్టిస్ మార్కండేయ ఖట్జూ గాంధీజీ గురించి చెప్పిన మాటల్లో యదార్థమెంత ఉందో విశ్లేషించుకోవాలి. ఆయన "ఈశ్వర్ అల్లా తేరే నామ్'-అంటూ మత సామరస్యానికి పాటు పడ్డారే గానీ, మతాన్ని నిరసించలేదు. వైజ్ఞానిక అవగాహన గూర్చి మాట్లాడలేదు. ఆ పని, తర్వాత కాలంలో పండిట్ నెహ్రూ చేసుకుంటూ వచ్చారు.

మతం-ఆధ్యాత్మికత-సైన్సుల పరిధులేమిటో తెలుసుకోవడానికి ఇక్కడ ఒక దృశ్యం చూపెడతాను-ఒక మత గురువు చిన్న గోచి గుడ్డ తప్ప మరేమీ లేకుండా అంటే దాదాపు నగంగా కూర్చుని భక్తులకు మతం-ఆధ్యాత్మికత-దైవభక్తి గూర్చి బోధిస్తున్నాడు. అయితే అతను కళ్ళజోడు పెట్టుకుని ఉన్నాడు. మరి అది ఎందుకూ? తన ఆత్మశక్తితో ఎదురుగా కూర్చుని ఉన్న భక్తజనాన్ని చూడొచ్చు కదా? ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సిందేమంటే-మత పిచ్చి అతని గుడ్డలిప్పదీసి నగంగా కూర్చోబెట్టింది. మతం అతణ్ణి అనాగరికుణ్ణి చేసింది. ఇక కళ్ళజోడు అంటే సైన్సు-అతనికి చూపునిచ్చింది. మత పిచ్చితో గుడ్డివాడైన వాడు కూడా సైన్సుపై ఆధారపడక తప్పలేదు. ఎదురుగా ఉన్న మైకు, కళ్ళద్దాలు తీసేసి జనానికి ఏమైనా బోధించగలడా? ఆలోచించుకోవాలి! మతం గొప్పదా? విజ్ఞాన శాస్త్రం గొప్పదా అనేది అర్థం చేసుకునే వాడికి, విషయం చెప్పకుండానే అర్థమవుతుంది! మతం ఆధారంగా అధికారంలో కొనసాగుతున్న నేటి కేంద్ర ప్రభుత్వ హయాంలో దేశంలో జరుగుతున్న దురాగతాలు ఎన్నని చెప్పగలం? ఎటు చూస్తే అటు లెక్కలేనన్ని ఉన్నాయి. రైల్వే-రక్షణ దళానికి చెందిన ఒక కానిస్టేబుల్ కదులుతున్న రైల్లో ముగ్గురు ముస్లింలను కాల్చి చంపాడు. మరోచోట ఒక ముస్లిం విద్యార్థిని వరుసగా క్లాసులోని తోటి విద్యార్థులంతా చెంపపై కొట్టాలంటూ ముజఫర్‌నగర్‌లో ఒక స్కూలు టీచర్ తన విద్యార్థులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా కాషాయ మూకలు ముస్లిం వ్యతిరేక ప్రసంగాలు చేయడం, ముస్లింలపై దాడులకు దిగడం జరుగుతున్న నేపథ్యంలో బిదూరీ విద్వేష ప్రసంగాలను కూడా చూడాల్సి ఉంది. ముస్లింలను సమూలంగా నిర్మూలించాలంటూ 'ధర్మ సంసద్'లు పిలుపునివ్వడం, గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారని లేదా గొడ్డు మాంసాన్ని తీసుకెళుతున్నారనే నెపంతో ముస్లింలను వేధించి కొట్టి చంపడమనేది హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిత్యం జరుగుతున్న విషయం-దేశ ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలు కాపాడటమంటే ఇదేనా? అని ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదాన్ని యూరపు దేశాల్లో 'టెర్రరిజం' అని అంటారు. ముస్లిం దేశాల్లో 'జీహాద్' అని అంటారు. దాన్నే సమకాలీన భారత దేశంలో 'సనాతన ధర్మం' అంటారని ఈ దేశ ప్రజలు నిర్వచించుకుంటున్నారు. ప్రపంచంలో మతాల ప్రాబల్యం తగ్గుముఖంలో ఉంటే, మన దేశంలో మాత్రం అధికారంలో ఉన్న ప్రభుత్వం-'మతమే దేశభక్తి' అని చెబుతోంది. క్రిస్టియానిటీని ప్రపంచంపై బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో-ఇప్పుడు అదే క్రిస్టియానిటీ-తగ్గు ముఖం పడుతోంది! ఇంగ్లాండ్‌లో క్రిస్టియన్ల సంఖ్య అరవై శాతం నుండి నలభై ఆరు శాతానికి పడిపోయింది. అలాగే ఏ మతాన్నీ పాటించని వారి సంఖ్య 26 నుండి 38 శాతానికి పెరిగింది. మరో దశాబ్దం నాటికి ఆ మతం మైనార్టీ స్థాయికి వచ్చినా ఆశ్చర్యపోనక్కర లేదు. అయితే మత ప్రాతిపదికన సామాజిక శత్రుత్వాలు పెరిగిపోయిన దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉంది. భారత దేశం 9.4, నైజీరియా 8.5, ఆఫ్ఘనిస్తాన్ 8, ఇజ్రాయిల్ 8, మాలి 7.9, పాకిస్తాన్ 7.5, ఈజిప్టు, లిబియా, సిరియా7.4. ఇందులో తక్కువ స్కోరు ఉంటే అక్కడ సుహృద్భావ వాతావరణం బావుందని అర్థం! అందువల్ల మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే వారిని, మూఢ విశ్వాసాలు ప్రచారం చేసే వారిని తక్షణం బహిష్కరించాలి.

# ఇరాన్ పేలుళ్లు దేనికి సంకేతం...



హమాస్ సాయుధుల ఏరివేత అంటూ ప్రారంభించిన దాడుల్లో ఇరవై రెండు వేలకు పైగా సామాన్య పాలస్తీనియన్లు మరణించటం తప్ప జరిగిందేమీ లేదు. కొన్ని నెలల పాటు దాడులు కొనసాగిస్తామని చెప్పటం గాజాలో విఫలమైనట్లు అంగీకరించటమే. అందువల్లనే ఉగ్రవాద చర్యల ద్వారా హత్యలకు తెరలేపి రెచ్చగొట్టేందుకు పూనుకున్నట్లు స్పష్టమైంది. బుధవారం నాడు ఇరాన్‌లో పేలుళ్లతో 103 మందిని చంపటం, 211 మందిని గాయపర్చటం, అంతకు ముందు లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలో హమాస్ సీనియర్ నేత సాలేఅల్ అరౌరీని చంపటం వాటిలో భాగమే. పశ్చిమాసియాలో గత రెండు మూడు రోజుల్లో జరిగిన పరిణామాల పర్యవసానాల గురించి ఆందోళన కలుగుతోంది. గాజాలో ఇజ్రాయిల్ ప్రారంభించిన జాతి హననం మూడవ నెలలో ప్రవేశిస్తున్నది. హమాస్ సాయుధుల ఏరివేత అంటూ ప్రారంభించిన దాడుల్లో ఇరవై రెండు వేలకు పైగా సామాన్య పాలస్తీనియన్లు మరణించటం తప్ప జరిగిందేమీ లేదు. కొన్ని నెలల పాటు దాడులు కొనసాగిస్తామని చెప్పటం గాజాలో విఫలమైనట్లు అంగీకరించటమే. అందువల్లనే ఉగ్రవాద చర్యల ద్వారా హత్యలకు తెరలేపి రెచ్చగొట్టేందుకు పూనుకున్నట్లు స్పష్టమైంది. బుధవారం నాడు ఇరాన్‌లో పేలుళ్లతో 103 మందిని చంపటం, 211 మందిని గాయపర్చటం, అంతకు ముందు లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలో హమాస్ సీనియర్ నేత సాలే అల్ అరౌరీని చంపటం వాటిలో భాగమే. గాజా నుంచి మిలిటరీని ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించి ప్రపంచ దృష్టిని మళ్లించి అక్కడ దాడుల తీవ్రతను పెంచటం, ఉగ్రవాద చర్యలకు పాల్పడటం అమెరికా, ఇజ్రాయిల్ వాటి మిత్రదేశాల పథకం తప్ప మరొకటి కాదు. దీనికి ప్రతీకార చర్యలు జరిగితే ఆ పేరుతో మంటను మరింత రాజేయటం, మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధాన్ని ప్రారంభించేందుకే ఇదంతా అన్నది స్పష్టం. వివిధ విశ్లేషణల పూర్వరంగంలో ఇవి ఎటు దారితీసేదీ అప్పుడే చెప్పలేము. 2020 జనవరి మూడున బాగ్దాద్ పర్యటనలో ఉన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ జనరల్ ఖాసిం సులేమానిని డ్రోన్ దాడితో అమెరికన్లు హత్యచేశారు. నాలుగవ వర్థంతి సందర్భంగా బుధవారంనాడు కెర్మాన్ పట్టణంలోని సులేమాని సమాధి సమీపంలో రెండు బాంబు పేలుళ్లు జరిపి అనేక మందిని బలిగొన్నారు. ఎర్ర సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలకు పోటీగా ఇరాన్ నౌక లంగరు వేయటంతో ప్రతీకారంగానే ఈ దాడి జరిగిందన్నది స్పష్టం. బాధ్యత తమదే అని ఇంతవరకు ఏ సంస్థా ప్రకటించనప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ హంతక దళాల పనే అన్నది వేరే చెప్పనవసరం లేదు. తగిన ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రకటించింది. మంగళవారం నాడు లెబనాన్ రాజధాని బీరుట్ శివారు పట్టణమైన ధివేలో హమాస్ అగ్రనేతలలో ఒకడైన అరౌరీ కార్యాలయాన్ని పేల్చివేసి హత్య చేశారు. మరుసటి రోజు ఇజ్రాయిల్ మొసాద్ (అమెరికా సిఐఎ వంటిది) అధిపతి డేవిడ్ బారెనె హమాస్ నేతలు ఎక్కడ ఉన్నా వారిని మట్టు పెడతామని బుధవారం నాడు ప్రకటించటానికి అర్థం తామే అరౌరీని చంపేసినట్లు చెప్పటమే. అదే రోజు లెబనాన్ లోని హిజబుల్లా కేంద్రాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో తొమ్మిది మంది మరణించారు. హమాస్‌ను అణచివేయలేకపోవటం, వారి దగ్గర బందీలుగా ఉన్న తమ వారిని విడిపించుకోలేకపోయామన్న అసహనం, జనంలో పెరుగుతున్న అసంతృప్తి, దిగజారుతున్న ఆర్థిక స్థితి యూదు దురహంకారులకు మింగుడు పడటం లేదు.

# మున్సిపాల్టీలపై కాంగ్రెస్ కన్ను

నల్గొండ, జనవరి 5, :రాష్ట్రంలో అధికారం మారడం, జిల్లాల రాజకీయ ముఖచిత్రాల్లో మార్పులకు కారణం అవుతోంది. గత ఏడాది తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో మెజారిటీ సాధించి కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టగా, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తెరపడింది. బీఆర్ఎస్ 2018లో రెండో సారి అధికారం చేపట్టాక జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలు సాధించింది. ప్రధానంగా మున్సిపాలిటీల్లో మెజారిటీ బీఆర్ఎస్ వశం అయ్యాయి. కొన్ని చోట్ల అధికారంలోకి రాగలిగిన స్థాయిలో బలం తెచ్చుకున్నా, కాంగ్రెస్ స్థానిక పీఠాలకు దూరం కావాల్సి వచ్చింది. ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లతో బీఆర్ఎస్ గట్టెక్కింది. ఇపుడు పరిస్థితి మారింది. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయి, పాలన కాంగ్రెస్ చేతికి వచ్చింది. దీంతో కాంగ్రెస్ స్థానిక నాయకత్వాలు మున్సిపాలిటీల్లో అధికారం కోసం ఎత్తులు వేస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో అతి ముఖ్యమైనది నల్గొండ జిల్లా కేంద్ర మున్సిపాలిటీ. ఈ మున్సిపాలిటీని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 మున్సిపాలిటీల్లో నల్గొండ, నేరెడుచర్ల, నందికొండ, హాలియా, చండూరు, కోదాడ, భువనగిరి, మోత్కూరు, ఆలేరు మున్సిపాలిటీల చైర్మన్లను దించేసి తమ పార్టీని మున్సిపల్ పీఠం ఎక్కించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికోసం మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాస నోటీలను ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ మంచి మెజారిటీతో మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నా.. ఆ తర్వాత వారిపై ఒత్తిళ్లు పెట్టడం ద్వారా చైర్మన్లు, పాలకవర్గంలోని అత్యధిక మంది కౌన్సిలర్లు పార్టీ మారి గులాబీ కండువాలు కప్పుకునేలా చేయగలిగారు. ఇలాంటి మున్సిపాలిటీల్లో ఇదే వ్యూహాన్ని ఇపుడు కాంగ్రెస్ అమలు చేయాలని చూస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అయిదు మున్సిపాలిటీల చైర్మన్లు ముందుగానే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిపోవడంతో వీరు అవిశ్వాస తీర్మానాల నుంచి బయటపడ్డారు. దేవరకొండ, చిట్యాల, హుజూర్ నగర్, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. దీంతో ఈ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చాయి. ఈ మున్సిపాలిటీల్లో ఎలాంటి పదవుల మార్పిడికి అవకాశం లేకుండా పోయింది. వీరంతా మొన్నటి శాసన సభ ఎన్నికలకు ముందే పార్టీ మారి, కాంగ్రెస్ అభ్యర్థుల కోసం పనిచేశారు. వారంతా ఎన్నికల్లో విజయం సాధించడంతో మున్సిపల్ చైర్మన్లు తమ పదవులు కాపాడుకున్నట్లు అయ్యింది. ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రమైన నల్గొండ మున్సిపాలిటీ వ్యవహారం ఇపుడు హాట్ టాపిక్ గా మారింది. 48 మంది కౌన్సిలర్లు ఉన్న ఈ మున్సిపాలిటీలో ఇపుడు బీఆర్ఎస్ లో కేవలం ఎనిమిది మంది మాత్రమే మిగిలారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ సమ ఉజ్జీలుగా కౌన్సిలర్లను గెలుచుకున్నా.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుల ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ మున్సిపల్ పీఠాన్ని ఎక్కకుండా అడ్డుకుని బీఆర్ఎస్ నుంచి సైదిరెడ్డిని చైర్మన్ చేశారు. కానీ, ఎన్నికల ముందే బీఆర్ఎస్ కు చెందిన వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ సహా, పది మంది కౌన్సిలర్లు గులాబీ గూటిని వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఆ తర్వాత కూడా మరికొందరు పార్టీ మారారు. ఇదే అదునుగా మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఉన్న బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ చేసేందుకు అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి. ఇప్పటికే కలెక్టర్ అవిశ్వాస నోటీసు ఇవ్వడంతో ఈ నెల 8వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ఆ రోజు అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగనుంది. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు చైర్మన్ సైదిరెడ్డి హైకోర్టు గడప తొక్కారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి విప్ జారీ చేయించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. కాగా, 8వ తేదీ సమావేశం తర్వాత.. ఈ నెల 16వ తేదీన కాంగ్రెస్ నుంచి చైర్మన్ ఎన్నిక ఉంటుందన్న భరోసాలో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో జరుగుతున్న అవిశాస రాజకీయాలు చర్చనీయాంశం అవుతున్నాయి.

# నల్గొండ జిల్లాకు మరో మంత్రి పదవి...



నల్గొండ, జనవరి 5, : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు నుంచే కేబినెట్ లో బెర్త్ కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల ముందు ఏఐసీసీ నాయకత్వం మంత్రి పదవి ఇస్తామన్న హామీ వల్లే రాజగోపాల్ రెడ్డి బీజేపీని వీడి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారన్న ప్రచారం కూడా ఉంది. కాంగ్రెస్ నుంచి ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా విజయాలు సాధించిన రాజగోపాల్ రెడ్డి 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచాక సీఎల్పీ పదవి కోసం కూడా ప్రయత్నించారు. ఆ పదవి దక్కకపోవడంతో, ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవీ కాలం ముగిశాక, కొత్త పీసీసీ సారథి కోసం కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఆలోచనలు మొదలు పెట్టడంతోనే రాజగోపాల్ రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి కోసం కూడా ప్రయత్నించి విఫలమయ్యారు. ఆ తర్వాత నుంచి పార్టీతో అంటీ ముట్టనట్టుగానే ఉన్న ఆయన చివరకు కాంగ్రెస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, బీజేపీలో చేరారు. బీజేపీ అభ్యర్థిగి మునుగోడులో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని కోల్పోయి, కాంగ్రెస్ అధికారంలోకి రావడం తెలంగాణ కాంగ్రెస్ కు కొంత ఊపు తెచ్చిపెట్టింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం అందిరిలో కలిగింది. ఈ సమయంలోనే ఏఐసీసీ నాయకత్వం రాజగోపాల్ రెడ్డిని బీజేపీ నుంచి తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత నామినేషన్ల దాఖలు సమయంలో పార్టీలో చేరి, మునుగోడు టికెట్ తెచ్చుకున్న రాజగోపాల్ రెడ్డికి ముందే మంత్రి పదవి హామీ ఇచ్చారని తెలుస్తోంది. ఈ కారణంగానే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ఆయన భావించినా, తొలి విడతలో ఆయనకు అవకాశం దక్కలేదు. మరో వైపు రాష్ట్ర కేబినెట్లో మరికొన్ని బెర్తులు ఖాళీగా ఉండడంతో మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి ప్రయత్నాల మాటెలా ఉన్నా.. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఇప్పటికే మంత్రులుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో ఉన్నారు. వీరిద్దరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు. ఇక పోతే ఒకే జిల్లా నుంచి ముగ్గురికి మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా..? అదీ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఎలా ఇస్తారు అన్న సందేహాలతో పాటు.. ఒకే కుటుంబానికి చెందిన సోదరులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో అన్నదమ్ములిద్దరికీ పదవులు ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉమ్మడి ఏపీలో వైఎస్ కేబినెట్ లో ఖమ్మం జిల్లాకు చందిన రాంరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం వల్ల, నల్గొండ జిల్లాకు చెందిన ఆయన సోదరుడు సూర్యాపేట ఎమ్మెల్యేగా ఉండిన రాంరెడ్డి దామోదర్ రెడ్డికి మంత్రి వర్గంలో చోటు లభించని అంశాన్ని విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో సైతం ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారయణరెడ్డి సోదరుల్లో వివేకానందరెడ్డికి అవకాశం దక్కని అంశాన్ని వీరు ఉదహరిస్తున్నారు. తక్కువ మంత్రి పదవులు ఉండడం, ఆశావాహులు ఎక్కువగా ఉండడం, ఇప్పటి దాకా మంత్రివర్గంలో చోటు దక్కని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు పార్టీ హైకమాండ్ ఆలోచన చేస్తోందన్న వార్తల నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డికి ఏ లెక్కన మంత్రి పదవి దక్కుతుందన్న అంశం చుట్టూ చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేదు. అదే మాదిరిగా, ముస్లిం మైనారిటీల నుంచి ప్రాతినిధ్యం లేదు. ఈ కారణంగానే ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి, ఈ ఖాళీని భర్తీ చేయాలన్న ఆలోచనలో కూడా ఉన్నట్టు చెబుతున్నారు. మరో వైపు జిల్లాకు చెందిన నాయకుడు అద్దంకి దయాకర్ మొన్నటి ఎన్నికల సమయంలో పార్టీ సూచన మేరకు తుంగతుర్తి టికెట్ ను త్యాగం చేశారని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆయనను మండలిలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఆయన కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారని తెలుస్తోంది. దీంతో ఈ అంశాలన్నింటినీ విశ్లేషిస్తే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి పదవి వరిస్తుందా..? లేదా..? అన్న విషయం ఉత్కంఠరేపుతోంది.

## నిరసనకు దిగిన విద్యుత్ వినియోగదారులు
## ఏఈకి వినతి పత్రం అందజేస్తున్న మండల వాసులు



మధిర బోనకల్లు ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలోని చిన్న, సన్నకారు చిరువ్యాపారులు, ఎస్సీ కాలనీ వాసులపై విద్యుత్ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు అమానుషమని ఎస్సీ కాలనీ వాసులు, చిరువ్యాపారులు శ్రీదుర్గా పిక్చర్ ప్యాలెస్ సెంటర్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, చిరువ్యాపారులు మాట్లాడుతూ.. సింగిల్ ఫేస్ విద్యుత్ అంతరాయాల వల్ల గృహోపకరణాలు కాలిపోతున్నాయన్నారు. గతంలో పలుమార్లు విద్యుత్ సిబ్బంది, అధికారులకు తెలిపిన నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. త్రిఫేస్ విద్యుత్ లైన్ గత ప్రభుత్వంలో మంజూరు అయ్యినప్పటికీ విద్యుత్ సిబ్బంది, అధికారులు చేతివాటం ప్రదర్శించి నిధులను, సామాగ్రిని స్వాహా చేశారని విమర్శించారు. మరోపక్క చిరువ్యాపారం నిర్వహించుకునే వారికి విద్యుత్ కలెక్షన్ ఇస్తూ, వాటిని విద్యుత్ సిబ్బందే తిరిగి మరల విద్యుతిని నిలిపివేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, విద్యుత్ మీటర్ల మంజూరులో వివక్ష చూపడం బాధకరమన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్సికాలనీవాసులు, ఆర్అండ్ రహదారుల వెంట చిరువ్యాపారాలు చేసుకునే విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించాలని ఏఈ ఉమామహేశ్వరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, మోర్ల మహేశ్వరావు, ఏటూరి పవన్, కోట గాంధీ, నారపోగు విజయ్, నారపోగు జాన్పైమాన్, తోటపల్లి స్వామి, సోమపొంగు తిరుపతిరావు, అంతోటి యేసు, గంగుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన, అభయహస్తం, 6 గ్యారంటీల
## దరఖాస్తు కేంద్రాలను సందర్శించిన కె.పి.విశాల్ గౌడ్



కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన ) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని, పద్మా నగర్ ఫేస్ 2, కల్పన సొసైటీ, మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్, వాణి నగర్ వినాయక మండపం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన, అభయహస్తం 6 గ్యారంటీల , దరఖాస్తు కేంద్రాలను యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ శుక్రవారం సందర్శించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరిస్తున్న 6 గ్యారంటీల దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తు కేంద్రాలలో, సంబంధిత అధికారులతో మాట్లాడి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాల్ గౌడ్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొని వారు మొదటి విడతలో శనివారం చివరి రోజు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాపాలన, అభయహస్తం, 6 గ్యారంటీల ను అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్ , జనవరి 05, ( ప్రజా పాలన ) : 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి,రాష్ట్ర ఎన్ఎస్యూఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్,మాజీ వార్డ్ సభ్యులు జాకీర్, వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.










కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315












# గేమ్ ఛేంజర్ గా కాళేశ్వరం అవినీతి

కరీంనగర్, జనవరి 5, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ఇప్పుడు గేమ్ చేంజర్గా మారుతోంది. జ్యూడీషియల్ విచారణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లోపు భారతీయ జనతా పార్టీ చాలా దూకుడుగా తెర ముందుకు వచ్చింది. సీబీఐ విచారణకు సిఫార్సు చేయాలని డిమాండ్ చేస్తోంది. గతంలో సీబీఐ విచారణ అడిగారు కదా ఇప్పుడు ఎందుకు కాళేశ్వరం అవినీతిని సీబీఐకి ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ దొంగ నాటకాలు ఆడుతున్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. వారంలో జ్యూడీషియల్ విచారణ ప్రారంభిస్తామని చెబుతున్నారు. గోదావరి నదీజలాల ఆధారంగా గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయి పరిశీలనకు సిద్ధమైంది. గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీబ్యారేజ్ పిల్లర్లు భూ మిలోకి కుంగిపోయిన ఘటనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. కాళేశ్వరం లో అక్రమాలు జరిగాయన్న అభియోగాలపై నిగ్గు తేల్చేందుకు న్యాయ విచారణ జరిపిస్తామని ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా నిండు సభలోనే ప్రకటించారు. దోషులు ఎంతటి వారైనా సరే ఎవరినీ ప్రభుత్వం వదిలిపెట్టదని హెచ్చరించారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఒకటే చెబుతోంది. ప్రాణహిత చేవెళ్ల ని 35 వేల కోట్లతో నిర్మించాల్సి ఉంటే.. ప్రాజెక్టు కట్టే పనిలో ఉండగా ప్రభుత్వం మారింది. ప్లాన్ మార్చేసి.. ప్రాజెక్టు లొకేషన్ బీఆర్ఎస్ మార్చిందని .. 35 వేల కోట్ల తో కట్టాలనుకున్న ప్రాజెక్టు . కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు ఖర్చు పెరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రారంభం నుంచి అనుమానాలు ఉ



న్నాయని కాంగ్రెస్ చెబుతోంది. మేడిగడ్డ కుంగిపోవడంతో అవినీతిపై మరింత ఎక్కువగా ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో గత ప్రభుత్వ హయాంలో 67 వేల 406 కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని తేల్చారు. ఈ ప్రాజెక్ట్ ఖర్చు ప్రతి పైసా కూడా అప్పు చేసి గత ప్రభుత్వం ఖర్చు చేసిందని.. ఇప్పుడు ఆ సొమ్ముకు మార్కెట్ రేటు కంటె 12 శాతం ఎక్కువ వడ్డీ ప్రజలు కట్టాల్సి వస్తోందన్నారు. ఒక్కో ఎకరానికి ఈ ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వడానికి రూ. 46 వేల ఖర్చు అవుతుంది. ఒక్కో యూనిట్ కరెంటుకు రూ. 6.40 బిల్లింగ్ జరిగితే దాన్ని గత ప్రభుత్వం రూ. 3గా చూపెట్టింది. ఐదేండ్లలో కాళేశ్వరం ద్వారా లిఫ్ట్ అయిన నీరెంత?.. తిరిగి సముద్రంలోకి చేరిందెంత? మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో 50 టీఎంసీలు నిల్వ చేస్తున్నా అక్కడ భూకంప తీవ్రతపై స్టడీ జరిగిందా? బాహుబలి పంపుల కొనుగోలులో జరిగిన గోల్‌మాల్ ఏంటి? మంథని, చెన్నూరు ప్రాంతాల్లో ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లింపు సంగతేంది? అనేది కాంగ్రెస్ నుంచి వస్తున్న ప్రధాన ప్రశ్న.వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పంప్‌సెట్లను స్థానికంగా అసెంబుల్ చేయించి, నాలుగు వేల కోట్ల రూపాయల చొప్పున వసూలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. కాళే శ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్ గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు మునుగిపోయి, మొత్తం 17 మోటార్లు దెబ్బతిని, ఇందులో ఆరు మోటార్లు పూర్తిగా నాశనం కాగా? వీటి మరమ్మతుకు కావాల్సిన 12 వందల కోట్ల రూపాయల ఖర్చును ఈ పంప్‌హౌస్ నిర్మించిన కాంట్రాక్టరే భరిస్తారని, 'డిఫెక్ట్ లయబిలిటీ'లో భాగంగా, ఈ బాధ్యత కాంట్రాక్ట రేదేనని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనకు విరుద్ధంగా, పంప్‌హౌస్ రిపేర్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్ దరఖాస్తు చేశారని, ఇది పెండింగ్‌లో ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సముద్ర మట్టానికి 126 మీటర్ల ఎగువన పంప్‌హౌస్ నిర్మించాల్సివుండగా, 110 మీటర్ల ఎగువన మాత్రమే పంప్‌హౌస్ నిర్మించారని కూడా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రస్తావించారు. అంటే? దాదాపు 50 అడుగుల తక్కువ ఎత్తులో పంప్‌హౌస్ నిర్మించారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ జరిపించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే స్వయంగా ప్రకటించారు. ముఖ్యమంత్రితోపాటు కీలక మంత్రులు అందరికీ ఈ విషయంపై మంచి "పట్టు" ఉండటమే కాక, ఈ వ్యవహారంలో నిజం నిగ్గు తేల్చాలన్న పట్టుదల కూడా ఉంది. దీనికి తోడు, ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ కూడా పెండింగ్‌లో ఉంది. బీజేపీ కూడా మొదటి నుంచి కాళేశ్వరం అవినీతిపై ప్రశ్నిస్తూనే ఉంది. గతంలో కాంగ్రెస్ నేత రేవంత్ నేరుగా సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేశారు. కానీ ఎలాంటి విచారణ జరగలేదు. సీబీఐ విచారణ జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాల్సి ఉందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి గతంలో డిమాండ్ చేసినట్లుగా సీబీఐకి సిఫారసు చేయాలని.. రెండు రోజుల్లో విచారణ ప్రారంభిస్తామని కిషన్ రెడ్డి సవాల్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం ఇదంతా బీజేపీ బీఆర్ఎస్ గేమ్ ప్లాన్ లో భాగమని నమ్ముతోంది.సీబీఐ చేతికి ఇస్తే.. ఇతర కేసుల్లాగే రాజకీయ అవసరాలకు వాడుకుని బీఆర్ఎస్ నేతల్ని గుప్పిట్లో పెట్టుకుని కేసును పక్కన పెట్టేస్తారని .. కాళేశ్వరం బడా కాంట్రాక్టర్ బీజేపీకి కొన్ని వందల కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంట్రాక్టర్ ను తప్పించడానికే కేసు విచారణ తమ చేతికి రావాలని బీజేపీ నేతలు కోరుకుంటున్నారని అనుమానిస్తున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ.. కాళేశ్వరంలో ఎక్కడెక్కడ ఎంతెంత అవినీతి జరిగిందో తమకు పూర్తి సమాచారం ఉందని.. జ్యూడిషియల్ విచారణతో మొత్తం ప్రజల ముందు పెడతామని అంటున్నారు.మొత్తంగా రెండు పార్టీలు కాళేశ్వరంపై విచారణకు పోటీ పడుతున్నాయి. విచారణ ఎవరు చేస్తారు.. ఎవరు నిజాల్ని బయటపెడతారన్నది సస్పెన్స్ గా మారింది. ఇవన్నీ రాజకీయ ఆటలేనని రూపాయి కూడా అవినీతి బయట కురాదని నమ్మేవాళ్లు కూడా ఎక్కువే ఉన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్



మధిర జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో శుక్రవారం నాడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి వాటి అమలకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వంగవీడు గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ పంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, బుచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కర్నాటి శ్రీధర్ మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ



మధిర రూరల్ జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజుల క్రితం మధిర వాస్తవ్యులు మధిర ఎంపీడీవో ఆఫీసులో ఇంచార్జ్ ఎంపీడీవో గా పనిచేసి ములుగు జిల్లా మండపేట ఎంపీడీవో గా పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కర్నాటి శ్రీధర్ మృతదేహానికి ఈరోజు రామాలయం రోడ్ లో వారి ఇంటి వద్ద శ్రీధర్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ కర్నాటి రామారావు నిడమానూరు వంశీ బుచ్చిరాం మాచర్ల సురేష్, ఉద్దండయ్య నివాళులర్పించారు.

# ఫిబ్రవరి నుంచి మహాలక్ష్మీ పథకం




హైదరాబాద్, జనవరి 5, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. ఆరు గ్యారెంటీల్లో ఉప్పటికే రెండింటిని అమలు చేస్తు న్నారు రేవంత్‌రెడ్డి సర్కార్... మహిళ కోసం మరో పథకాన్ని త్వరలోనే అమలు చేయనుంది. నెలఖారులోగా ప్రతి మహిళకు 2వేల 500 రూపాయలు ఇచ్చే స్కీమ్‌ను అమలు చేసేందుకు కసరత్తు చేస్తో ంది.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే... ఆరుగ్యారెంటీలు అమలు చేస్తామన్ని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. పవర్‌లోకి వచ్చిన మూడు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేసి చూపించింది. ఇప్పటికే తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అందు కోసం జీరో టికెట్ విధానం కూడా తెచ్చింది. ఆధార్ కార్డుతో పాటు.. ఏదైనా ఐడెంటీ కార్డు చూపించి.. ఆర్టీసీ బస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని దాదాపుగా రాష్ట్ర మహిళలంతా వినియోగించుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులన్నీ ఎప్పుడూ ఫుల్లుగానే కనిపిస్తున్నాయి. ఇక రెండోది... రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా. ఈ పథకం కింద పరిమి మితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. పేద ప్రజలంతా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఇక ఇప్పుడు మరో ప్రధానమైన హామీని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది కాంగ్రెస్ పార్టీ. ఈ జనవరి నెలాఖరులోగా ఈ పథకానికి శ్రీకారం చుట్టాలని భావిస్తోంది. మహాలక్ష్మీ పథకం కింద రూ. 2,500మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఆ హామీని అమలు చేసేందుకు అడుగులు ముందుకు వేస్తోంది. నెలాఖరులో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయాన్ని అందించే పథకాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రాకముందే ఈ పథకాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆర్థక శాఖతో చర్చించినట్లు సమాచారం. వచ్చే నెలలో మహిళల ఖాతాల్లో రూ. 2,500 జమ చేసేలా చూడాలని అధికారులు ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం.. ఇప్పటికే దరఖాస్తు ఫారాలు తీసుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు విధానాన్ని తీసుకొచ్చింది. ప్రజాపాలన పేరుతో గ్రామ, వార్డు సభలు ఏర్పాటు చేసి.. దరఖాస్తులు స్వీకరిస్తోంది. దరఖాస్తుల స్వీకరణకు జనవరి 6వ తేదీ వరకే సమయం ఉంది. అర్హులంతా ఆలోగా సంక్షేమ పథకాలకు అప్లై చేసుకోవాలని సూచించింది. దరఖాస్తుల ఆధారంగా... మహాలక్ష్మి పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసి.. నెలకు రూ. 2,500 ఇచ్చే పథకాన్ని అమలు చేయబోతోంది రేవంత్‌రెడ్డి సర్కార్. తెలంగాణ మహిళలు కూడా నెలకు రూ. 2,500 పథకం ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. దీంతో... వీలైంత త్వరగా ఈ స్కీమ్‌ను అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే... ఎన్నిక కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో పథకాల అమలు ఆలస్యమవుతుంది. అదే జరిగితే... లోక్‌సభ ఎన్నికల వేళ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం ప్రతి పక్షాలకు ఇవ్వకుండా... మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నెలకు రూ. 2,500 ఆర్థిక సాయాన్ని త్వరగా అమలు చేసే పనిలో ఉంది తెలంగాణ ప్రభుత్వం. లోక్‌సభ నోటిఫికేషన్ వచ్చే లోగా ఈ పథకాన్ని ఆచరణలో పెట్టాలని.. వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే కర్ణాటక, మధ్యప్రదేశ్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి పథకాలే అమల్లో ఉన్నాయి. దీంతో ఆ పథకాలపై అధ్యయం చేసి, ఎంత ఖర్చు అవుతుందో తెలపాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు సమాచారం.

# కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ... సాధ్యమేనా



హైదరాబాద్, జనవరి 5, తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు షెడ్యూల్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. 18వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు. 29వ తేదీన పోలింగ్ జరుగుతుంది. అదే రోజు కౌంటింగ్ జరుగుతుంది. నిజానికి తెలంగాణలో ఎమ్మెల్సీ ఖాళీలు లేవు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డి పోటీ చేసి గెలిచారు. వీరు అంతకు ముందే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. దీంతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేసే ముందు ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. వారి స్థానాల్లోకి కొత్త అభ్యర్థులను ఎన్నుకునేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. రెండు స్థానాలకు నామినేషన్లు దాఖలైతే పోలింగ్ ఉండదు. ఏకగ్రీవం అవుతుంది. తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కొక్కరికి 60 ఓట్లు వస్తే ఎమ్మెల్సీ అవుతారు. కానీ కాంగ్రెస్ పార్టీకి 65 మంది ఉన్నారు. బీఆర్ఎస్‌కు 39 మంది మాత్రమే ఉన్నారు. బీజేపీ, ఎంఐఎం ఒకే అభ్యర్థికి మద్దతిచ్చే అవకాశాలు ఉండవు. బలం తక్కువ అయినా రెండో స్థానం బీఆర్ఎస్ గెలుచుకోవచ్చు. కానీ .. కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థుల్ని నిలబెడితే మాత్రం.. పోరు ఆసక్తికరంగా మారుతుంది. బీఆర్ఎస్ పోటీ నుంచి వైదొలిగితే కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవం అవుతారు. బీఆర్ఎస్ పోటీ పెడితే.. మాత్రం ఎన్నిక రచ్చ అవుతుంది. కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహించే అవకాశం ఉంది.మరో ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా ఎమ్మెల్స పదవికి రాజీనామా చేశారు. ఆయన పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలిచారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయన... ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఫలితంగా మండలిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కాస్త ఖాళీ అయ్యింది. 2021 మార్చి 14న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగగా... ఆ సమయంలో మొత్తంగా 76 మంది వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడగా.. ఇండిపెండెంట్ గా బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న టఫ్ ఫైట్ ఇచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న మధ్య హోరాహోరీ పోరు నడవగా... చివరకు పల్లా విజేతగా నిలిచారు. ఆయన ఆ పదవిలో ఆరేళ్ల పాటు కొనసాగాల్సి ఉంది. కానీ తాజా ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేసి గెలవడంతో ఆయన రాజీనామా అనివార్యమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా ఆదేశించాలు ఇచ్చింది ఈసీ. ఓటరు నమోదు కోసం నిర్ణీత షెడ్యూల్‌ను వెల్లడించగా... ఓటర్ల నమోదు ప్రక్రియకు శనివారం పబ్లిక్ నోటీస్ జారీ చేసింది. ఫిబ్రవరి 6కల్లా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని... 24వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను వెల్లడించాలని పేర్కొంది. ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితాను ప్రకటించాలని స్పష్టం చేసింది. గవర్నర్ కోటాలోనూ రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

## కొంపల్లిలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ మహొత్సవం

కుత్బుల్లాపూర్, ( ప్రజాపాలన ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటిలో గల కొంపల్లిలో పులి కుమార్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ మహొత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహ పడి పూజకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు చిరు వ్యాపార సంఘం ఘన సన్మానం

మధిర జనవరి 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో నేడుచిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో బట్టి విక్రమార్కుడు ఘన సత్కారం నేడు సాయంత్రం ఐదు గంటలకు రెడ్డి గార్డెన్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న భట్టి పౌర సన్మానం కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం వారి ఆధ్వర్యంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన సన్మానం చేయటానికి నిర్ణయించారు. కావున చిరు వ్యాపారులందరూ నేడు సాయంత్రం మూడుగంటలకల్లా రెడ్డి కళ్యాణ మండపం దగ్గరకు చేరుకోవాలని కోరుతున్నారు. ప్రతి ఒక్కరు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు సన్మానానికి అధిక సంఖ్యలో పాల్గొని చిరు సత్కారం చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని చిరు వ్యాపార సభ్యులు కోరుతున్నారు

# విజయనగరంలో తమ్ముళ్ల పోటీ సీటు నీదా...నాదా

విజయనగరం, జనవరి 5, : విజయనగరం జిల్లా తెలుగుదేశం రాజకీయం బంగ్లా నీడలోనే నడిచేది. అటువంటి చోట తొలిసారి ధిక్కార స్వరం ప్రతిధ్వనించింది. ధ్వనించడమే కాదు అశోక్ నాయకత్వాన్ని బహిరంగంగా సవాలై నిలిచింది. అక్కడకే పరిమితం కాలేదు. బస్తీమే సవాల్ అన్నట్లు సమీపంలోనే మరో కార్యాలయం కూడా తెరుచుకుంది. వీటన్నింటి రీత్యా ఎన్నడూ లేనంతగా టి.డి.పి. బలహీనంగా కనిపించడం అనివార్యమయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికలలో టి.డి.పి. ఉనికే ప్రశ్నార్ధకంగా మారిపోయింది. ఈ పరిణామాలు అన్నింటి వలనే టి.డి.పి.లో అభ్యర్థి ఎవరు అన్న అంశం తెరమీదకి వచ్చేటట్లు చేసింది. అందరూ చర్చించుకునే అవకాశాన్ని కల్పించింది. ఒక పక్క విజయనగరం పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేగా అశోక్ గజపతిరాజు నిలుస్తారని పార్టీ శ్రేణులు నమ్ముతున్నారు. ఇంకో పక్క బి.సి. కార్డుతో మీసాల గీత టిక్కెట్ కోసం పోటీలో నిలిచారు. ఇలా ముగ్గురు టి.డి.పి. చిత్రంలో రక్తికట్టిస్తున్నారు. ఇంతకూ అభ్యర్థి ఎవరు అన్నది మాత్రం ప్రస్తుతానికి ఓ ప్రశ్నే!? అధితి గజపతిరాజు భవిష్యత్ కి గ్యారంటీలో భాగంగా ఇంటింటి ప్రచారంలో షాక్ ఇచ్చే ప్రకటన చేశారు. అశోక్ గజపతిరాజు కుమార్తె అధితి గజపతిరాజు విజయనగరం అభ్యర్థి అని మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ప్రసాదుల కనక మహాలక్ష్మి తమ వార్డు పరిధిలో ఓ అవ్వకి పరిచయం చేశారు. ఆ క్రమంలోనే "ఎమ్మెల్యేగా నేనే పోటీచేస్తున్నా" అని ఆమె పరిచయం చేసుకు




న్నారు. పరిచయం చేసుకోవడమే కాదు. గడిచిన నెల రోజులుగా రాజకీయంగా ఆమె యాక్టివేట్ అయ్యారు. పార్టీ కార్యక్రమంలోనే కాదు. ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళనల్లో కూడా భాగస్థులవుతున్నారు. పార్టీన మావేశాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారు. కొద్ది కాలం విరా మం తరువాత ఆమె క్రియా శీలకంగా మారారు. దీంతో ఆమె ప్రకటించుకున్న విధంగా తానే అభ్యర్థి అన్న సంకేతాలను ఇచ్చారు. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నారు.సరిగ్గా ఈ ప్రకటనే ఇప్పుడు విజయనగరంలో సంచలనంగా మారింది. రేపటి ఎన్నికలలో ఎవరిని టిక్కెట్ వరిస్తుందో ఎవరూ చెప్పుకోలేని అయోమయ పరిస్థితి. అలాంటి స్థితిలో అధితి గజపతిరాజు చేసిన ప్రకటన రాజకీయంగా హ?రెత్తిస్తోంది. ఇన్ చార్జ్ లుగా కొనసాగుతున్న వారిలో అవసరమైతే కొంత మందిని మార్చుతామని చంద్రబాబు గతంలో ఇచ్చిన సంకేతాలు ఉండనే ఉన్నాయి. ఏ చోట అభ్యర్థి ఎవరో కనీస స్థాయిలో కూడా లీకులకు తావులేని పరిస్థితి కొనసాగుతోంది. దీనికి ప్రధాన కారణం పొత్తు రాజకీయాలే అన్నది సుస్పష్టం. పొత్తులు ఇంకా పొడవకముందే, సీట్లు సర్దుబాటు కాకముందే తనకి తానుగా తానే ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నానని చెప్పడం వైరల్ గా మారడం సహజం. అధిష్టానం నుంచి గానీ, అశోక్ గజపతిరాజు నుంచి గానీ ఎటువంటి ప్రకటనా ఇప్పటికైతే వెలువడలేదు. కాని, పార్టీ ఇన్ చార్జ్ గా ఉన్న అధితి స్వయం ప్రకటన అనేక ఆలోచనలకి, విశ్లేషణలకు తావిచ్చింది. ఇప్పటికీ తావిస్తూనే ఉంది. వాస్తవానికి ఆమెనే ఎన్నికల బరిలో నిలపాలని పార్టీ నిర్ణయించుకుందా? లేక మరొక గొంతకు తావు లేకుండా నిరోధించే వ్యూహమా ? అన్నది ప్రస్తుతానికి ఊహాగానంగానే ఉంది. మొన్నటి ఎన్నికలలో అధితి గజపతిరాజు, అశోక్ గజతిరాజు ఓటిమి పాలుకావడంతో బంగ్లాలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కొంత మందిని దూరం పెట్టారు. అధితి నాయకత్వం ఇష్టం లేని వారు మీసాల గీతకి అండగా నిలిచారు. ఆమెతో నడుస్తున్నారు. ఆమె ప్రత్యేకంగా కార్యాలయం తెరిచారు. దీంతో మీసాల గీత తెరిచిన కార్యాలయంలో హడావిడి మొదలయ్యింది. ఈ క్రమంలోనే బి.సి. నినాదం పార్టీలో చాపకింద నీటిలా నడిపేందుకు పావులు కదిలాయి. అస్వస్థత నుంచి తేరుకున్న అశోక్ గజపతిరాజు పార్టీని చక్కదిద్దే చర్యలు చేపట్టారు. ప్రధాన సామాజిక వర్గాలకు పార్టీ కమిటీలకు సారధుల్ని చేశారు. ఆ మేరకు గీతకి చెక్ చెప్పారు. పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగించారు. అశోక్ గజపతి రాజే స్వయంగా వ్యవహారా లను నడుపుతున్నారు. అయిన ప్పటికీ ప్రస్తుతం పరిస్థితుల్లో అసెం బ్లీ బరిలో అశోక్ గజపతిరాజు నిలుస్తారన్న ప్రచారం సాగిం ది.అయినా, మీసాల గీత వర్గం మాత్రం పునరాలోచన చేయలేదు. కార్యాలయ తలుపులు మూయ లేదు. బి.సి. సమావేశాలలోనూ, అధిష్టానానికి అందుబాటులోనూ ఉంటూ వస్తున్నారు. మొన్నటి చంద్రబాబు అరెస్టుకి వ్యతిరేకంగా వేరే వర్గంగా ప్రజల్లోకి వెళ్లారు. మీడియా సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు.ఇటువంటి వాతావరణంలో అసెంబ్లీ బరిలో తానే నిలుస్తున్నట్లుఅధితి గజపతిరాజు తేల్చేశారు. ప్రకటించడమే కాదు పూర్తి స్థాయిలో క్రియాశీలంగా మారారు. ప్రజాందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీ సమావేశాలలో ముందు భాగాన కనిపిస్తున్నారు. మరో ఆలోచనలకి, మరో వాదనలకీ తావు లేకుండా చేశారు. చూసిన వారికి అభ్యర్థి ఆమెనేమో అనిపించేంతగా పరిస్థితి మొత్తాన్ని మార్చేశారు. ఇప్పుడిదే చర్చనీయాంశంగా మారింది. నిజంగానే ఆమె బరిలో నిలుస్తున్నారా? లేక బయట జరుగుతున్న చర్చలకు ఫుల్ స్టాప్ పెట్టాలని వ్యూహం పన్నారా ? అన్నది తేలాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో బంగ్లాకూ, గీత కార్యాల యానికి మధ్య అటూ, ఇటూ నడిచే వారి అధికమ వుతున్నారు. అటువంటి ఊగిస లాటలకి తావులేకుండా చేయాలని అధితి వచ్చినట్లు ఆమె ప్రకటన చెప్పకనే చెబుతోంది. ఒక అడుగు ఇటు, మరో అడుగు అటు వేస్తున్న నాయకులకు ఎటో తేల్చుకోవాలని చెప్పినట్లుగానూ అర్థమవుతుంది. దీంతో బంగ్లాలో ఇప్పటికే మసులు తున్న వారికీ, గీత ఆవరణంలో ఉన్న వారికి ఒక క్లారిటీ ఇచ్చినట్లు అయ్యింది. అదే నిజమైతే విజయనగరంలో రాజకీయం ఎలా ఉంటుందో?!

# కర్నూలు ఫ్యాన్ లో ముసలం

కర్నూలు, జనవరి 5, :ఏపీలో ఎన్నికల హడావిడి మొదలైంది. అన్ని పార్టీలు అప్పుడే వివిధ రకాల కార్యక్రమాలతో ప్రచార యుద్ధంలోకి దిగాయి. గెలుపు మాదంటే మాదంటూ అన్ని సవాళ్లు విసురుతున్నాయి. గతంలో లాగా కాకుండా ఈసారి ఎన్నికలు హోరాహోరిగా ఉండనున్నాయి. వై నాట్ 175 అంటోన్న అధికార పార్టీ వైసీపీ ఇప్పటికే వ్యూహాలతో ముందుకువెళ్తోంది. ఇందులో భాగంగానే పనితీరు బాగోలేని ఎమ్మెల్యేలను, ఇంచార్జీలను తప్పించి కొత్త అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా ప్రకటిస్తుంది. అయితే, ప్రస్తుత ఎమ్మెల్యేలు కొందరూ తమకు సీట్లు కేటాయించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తూ రాజీనామా చేశారు. ఇదిలా ఉండగా కర్నూలు ఎమ్మిగనూరు వైసీపీలో అసమ్మతి పెరుగుపోతోంది. మచాని వెంకటేష్ ను నియోజకవర్గ ఇంచార్జిగా అధిష్టానం ప్రకటించడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి వర్గం. ఈ క్రమంలో ఎమ్మిగనూరులో వైసీపీ ముఖ్య నాయకులు భేటి అయ్యారు. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల ఎంపీపీ లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు హాజరైయ్యారుఎమ్మెల్యే సీటు చెన్నకేశవ రెడ్డి కుటుంబానికే టికెట్ కేటాయించాలి డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు లో ఎలాంటి బీసీ నినాదం లేదని కేవలం డబ్బులు ఇచ్చి తప్పుడు సర్వే రిపోర్ట్ పంపించారని విమర్శలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు టికెట్ చెన్నకేశవ రెడ్డికి కాకుంటే పార్టీ జెండా మోసిన వారికైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ విషయాలపై అధిష్టానం స్పందిస్తుందా? లేదా అనేది చూడాలి. కాగా, గతంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నా కేశవ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తననే ప్రకటించాలని కోరారు. మరి టికెట్ కేటాయించకపోవడంతో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ఏం చేయనున్నారనేది ఆసక్తికరంగా మారిందిఇదిలా ఉంటే.. అధికార పార్టీ వైసీపీలో టికెట్ల పంచాయితీ తారా స్థాయికి చేరింది. పలు సీట్లలో సిట్టింగ్ లను మార్చి వేరే వారిని సమన్వయకర్తలుగా నియమించడంతో టికెట్ దక్కని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ పార్టీకి రాజీనామ చేశారు. ఇదే అదనుగా పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ లపై స్థానిక నేతలు. ఆశావహులు అసంతృప్తి గళం వినిపిస్తున్నారు.

## ఆటో డ్రైవర్ల ర్యాలీ

విశాఖ:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి జీవో ఇస్తామని ప్రభుత్వం తెలియజేయడంతో గాజువాక నియోజకవర్గంలో ఆటోలను నిలిపివేశారు. గాజువాక నియోజకవర్గం పరిధిలో 86 ఆటో యూనియన్ల శాంతియుత ర్యాలీలో పాల్గొంటున్నారు. ర్యాలీ అనంతరం కలెక్టర్కు వినత పత్రం అందజేసారు.

# పారిశుద్ధ్య కార్మికులు నిరసన బాట

గుంటూరు. జనవరి 5, :తమ సమస్యల పరిష్కారం కోసం పారిశుద్ధ్య కార్మికులు గత కొంతకాలంగా ఆందోళన బాట పట్టారు. చెత్త ఎత్తకుండా విధులను బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు. గుంటూరు జిల్లాలోని పొన్నూరు మున్సిపాలిటీలో, పల్నాడు జిల్లాలోని నర్సరావుపేటలో ఈ ఆందోళన ఉధృతరూపం దాల్చింది. చెత్త పేరుకుపోతుండటంతో పట్టణాల్లో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. చెత్త ఎత్తేందుకు ఇతర కార్మికులను పనిలోకి తీసుకొస్తున్నారు. దీంతో ఇప్పటికే ఆందోళన బాట పట్టిన కార్మికుల చెత్త తరలించే వాహనాలను అడ్డుకుంటున్నారు. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో ఘర్షణ వాతావరణం నివారించి పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి రంగంలోకి దిగారు.పట్టణంలో టెంపరరీ కార్మికులతో కలిసి చెత్త ఎత్తుతున్నారు. మరి కొన్ని చోట్లు రోడ్లపై ఉన్న చెత్తను ఊడుస్తున్నారు. అంతేకాకుండా బ్లీచింగ్ చల్లడం, కార్మికులతో కలిసి డస్ట్ బిన్నులను డంపింగ్ యార్డ్?కు తరలించడం చేస్తున్నారు. రెండు రోజుల నుండి ఉదయాన్నే రోడ్లపై ప్రత్యక్షమవుతూ టెంపరరీ కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఎమ్మెల్యేనే నేరుగా రంగంలోకి దిగడంతో మున్సిపల్ కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రాక్టర్లను అడ్డుకోవడం, టెంపరరీ కార్మికుల విధులను అడ్డుతగిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించడంతో మున్సిపల్ కార్మికులు మరింతగా భయపడుతున్నారు.ఇది ఇలా ఉండగా ఎమ్మెల్యే చెత్తను రోడ్లపై వేయవద్దంటూ నేరుగా ప్రజలకే విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె విరమించేవరకూ ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలంటున్నారు. టెంపరరీ కార్మికులకు పట్టణ వాసులు సహకరిస్తే అంటురోగాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే నేరుగా రంగంలోకి దిగడంతో పట్టణ వాసులు కూడా తమవంతుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# పొత్తులపై రాని క్లారిటీ..!

విజయవాడ, జనవరి 5, :టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరుతుందా? ఏపీ వ్యవహారాలపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెట్టిందా.. ? పొత్తులపై అభిప్రాయాలను తెలుసుకునేందుకే తరుణ్చుగ్ వచ్చారా?. ఇవాళ్టి పదాధికారుల సమావేశంలో ఏం జరగబోతుంది.? ఇలాంటి ప్రశ్నలతో .. ఏపీలో రాజకీయం వేడెక్కింది. గెలుపే అజెండాగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇదే తరుణంలో ఏపీ బీజేపీ కూడా దూకుడు పెంచింది. విజయవాడ కేంద్రంగా బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి నేతృత్వంలో పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11అంశాలతో ఏపీ బీజేపీ రాజకీయ తీర్మానం చేసింది. 10 తీర్మానాలు వైసీపీ వైసీపీ వైఫల్యాలపై చేస్తే.. ఒక తీర్మానం మాత్రం జనసేన మిత్రపక్షమని పేర్కొన్నారు. ఈ రాజకీయ తీర్మానాన్ని ఏపీ బీజేపీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏపీలో వైసీపీ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి. వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా చెప్పుకొని ప్రభుత్వం పబ్బం గడుపుతోందని మండిపడ్డారు పురందేశ్వరి.మరోవైపు తీర్మానాల్లో టీడీపీతో పొత్తు అంశాన్ని ప్రస్తావించలేదు. టీడీపీతో పొత్తు అంశాన్ని పార్టీ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పార్టీ ముఖ్య నేతలు సూచించారు. మొత్తంగా ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో పార్టీ శ్రేణుల్లో ఉన్న పొత్తుల డైలమాను తేల్చేసే దిశగా కసరత్తు చేస్తోంది బీజేపీ. టీడీపీ, జనసేన పార్టీలు ఇప్పటికే కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో ఈ కూటమిలో బీజేపీ చేరుతుందా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది పొత్తులపై నేతల అభిప్రాయాలను తరుణ్ చుగ్కు ఏపీ బీజేపీ ముఖ్యనేతలు వివరించనున్నారు. నేతల అభిప్రాయాలను విడివిడిగా తెలుసుకొని కేంద్ర పెద్దలకు ఫైనల్ అవుట్పుట్ ఇస్తారని తెలుస్తుంది. షో ఇవాళ్టి పధాదికారుల భేటీలో పొత్తులపై స్పష్టత వచ్చే ఛాన్స్ లేకపోలేదంటున్నారు బీజేపీశ్రేణులు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్నికల వెళ్తాయన్న చర్చల నేపథ్యంలో పొత్తులపై చర్చించి.. బీజేపీ నేతలు ఢిల్లీకి రిపోర్ట్ ఇవ్వబోతున్నారు. రాష్ట్ర నేతల అభిప్రాయం మేరకు హైకమాండ్ స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది.

# అదాయపు పన్నుచెల్లింపుకోసం టిపి హబ్ ను వినియోగించుకోవాలి

విశాఖపట్నం :ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తు న్న టాక్స్ పేయర్స్ హబ్ ను ప్రతి ఒక్క రు స్వచ్ఛందంగా వినియోగించుకోవా లని విశాఖలో ఇన్కమ్ టాక్స్ అధికా రులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో అధికారులు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు టాక్స్ పేయర్స్ కోసం విశాఖ బీచ్ రోడ్ లోని జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసే హబ్ను వినియో గించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మాన్ని ఆరవ తేదీన టిపిఎస్ అడ్మిన్ అర్చన చౌదరి, ఏపీ అండ్ టి ఎస్ మెటాలి మధుస్మిత, ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ కే మహా పత్రం చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు.ఈ అవకాశాన్ని టాక్స్ పేయర్స్ స్వచ్ఛం దంగా వినియోగించుకోవాలని కోరారు.

# ఖర్గేకు పరీక్షా కాలమే...

వారసత్వ రాజకీయాలు అనే చర్చ వస్తే ముందుగా కాంగ్రెస్ పార్టీనే ప్రస్తావిస్తారంతా. అంతగా ఆ పార్టీ గురించి ఆ అభిప్రాయం అందరిలోనూ నాటుకుపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ప్రచారాన్ని గట్టిగానే చేసింది. ఎన్నికల సమయంలో ప్రతిసారీ ఈ అస్త్రాన్నే ప్రయోగిస్తూ ఉంటుంది. తమ స్వార్థ రాజకీయాల కోసం దేశ భద్రతను పణంగా పెట్టారంటూ తీవ్రంగానే మండి పడుతుంది. ఈ మరకను పోగొట్టుకునేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాల్లో ఒకటి..అధ్యక్ష పదవిని గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తికి కాకుండా వేరే వ్యక్తికి అప్పగించడం. దళిత నేత, పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న మల్లికార్జున్ ఖర్గేని ఎన్నుకుంది. దాదాపు ఏడాదిగా ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెనకబడిన వర్గానికి చెందిన ఓ కీలక నేతకు పార్టీ పగ్గాలు అప్పగించి తమ పార్టీ సిద్ధాంతం మారిపోయిందనే సంకేతాలిచ్చింది కాంగ్రెస్. ''ఖర్గే కీలుబొమ్మ మాత్రమే" అని బీజేపీ విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీని సంప్రదించకుండా ఆయన ఏ నిర్ణయం తీసుకోకపోవచ్చు. కానీ...ఇప్పటి వరకూ హైకమాండ్తో విభేదాలు మాత్రం లేవు. విధేయుడిగా ఉంటూనే సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టో తయారు చేయడం నుంచి ప్రచారం వరకూ ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. పార్టీని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల సంగతి ఎలా ఉన్నా గతంతో పోల్చుకుంటే కొంతలో కొంతైనా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని పార్టీ వర్గాలు చాలా ధీమాగా చెబుతున్నాయి. అయితే...ఈ మధ్య జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్ని డీలా పడేశాయి. మూడు రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలోకి వచ్చింది. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉన్నా రాజస్థాన్లో అంతర్గత కలహాలు కాంగ్రెస్ని బాగా దెబ్బ తీశాయి. "కాంగ్రెస్ అంటే ఇంతే" అనే మచ్చ తెచ్చి పెట్టాయి.



ఇప్పుడిదే అంశంపై ఫోకస్ పెట్టారు మల్లికార్జున్ ఖర్గే. అందుకు కారణం మరి కొద్ది నెలల్లోనే లోక్సభ ఎన్నికలు జరగనుండడం. జరిగిందేదో జరిగింది..ఇక జరగాల్సింది చూడండి అని పార్టీ నేతలకు హితోపదేశం చేస్తున్నారు ఖర్గే. ఈ ఎన్నికలకు మిగిలింది మూడు నెలలే. అందుకే ఇప్పటి నుంచే కార్యకర్తల్ని సిద్ధం చేసి ప్రచారాన్ని మొదలు పెట్టాలన్న దూకుడుతో ఉన్నారు. అందుకే "మీలో మీరు గొడవ పడడం ఆపేసి పార్టీ కోసం పని చేయండి" అని సున్నితంగానే మందలించారు ఖర్గే. కానీ ఇది ఎంత వరకూ పాటిస్తారన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. ఓ రకంగా చెప్పాలంటే రానున్న లోక్సభ ఎన్నికలు కాంగ్రెస్కే కాదు...ఖర్గేకి కూడా లిట్మస్ టెస్ట్ లాంటివే. అధ్యక్ష పదవి వచ్చిన తరవాత తొలిసారి సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలోనే హైకమాండ్ ఖర్గేపై చాలా అంచనాలే పెట్టుకుంటుంది. ఆ అంచనాలను ఖర్గే అందుకుంటారా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన విషయం. ఇటీవల జరిగిన మీటింగ్లో ఖర్గే చెప్పిన ముఖ్యమైన విషయం ఏంటంటే..మైక్రో మేనేజ్మెంట్. అంటే పోలింగ్ బూత్లలోని ఓటర్లను వ్యక్తిగతంగా కలవడం. ఎక్కడెక్కడ ఏయే వర్గాల వాళ్లు ఎక్కువగా ఉన్నారో తెలుసుకోవడం. దాని ఆధారంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవడం. ఇదీ ప్రణాళిక. ఇదే సమయంలో చాలా ముఖ్యమైన విషయం చెప్పారు ఖర్గే. ''అంతర్గత సమస్యల్ని అనవసరంగా బయట పడేయొద్దు" అని. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సహా మైనార్టీ ఓట్లపైనే మల్లికార్జున్ ఖర్గే ఎక్కువగా దృష్టి పెట్టారు. కొన్ని చోట్ల వాళ్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందన్నది ఆయన చేస్తున్న వాదన. ఖర్గే ముందున్న అతి పెద్ద సవాళ్లలో మరోటి ఇండియా కూటమిలో చీలికలు రాకుండా చూసుకోవడం. ఇది చాలా పెద్ద టాస్క్. ఎన్డీయేని ఢీకొట్టాలంటే కూటమిగానే కలిసుండాలన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. గెలుపోటముల సంగతి పక్కన పెడితే ఈ ఆలోచన సరైందే అయ్యుండొచ్చు. కానీ...కూటమిలో చివరి వరకూ విభేదాలు రాకుండా ఉంటాయా అన్నది అనుమానమే. ఇప్పటికే కాస్త రుసరుసలు మొదలయ్యాయి. సీట్ల షేరింగ్ విషయంలో ఖర్గే ఏం చేయనున్నారన్నదీ ఉత్కంఠ రేపుతున్న అంశం. సీట్ల షేరింగ్లో ఇంకా క్లారిటీ రాకముందే ప్రధాని అభ్యర్థిపై చర్చ జరుగుతోంది. పైగా...మల్లికార్జున్ ఖర్గేని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించారు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనలపై ఖర్గే స్పందించిన తీరు చూస్తుంటే ఆయనకీ ప్రధాని అభ్యర్థిగా నిలబడడం ఆసక్తిగానే ఉన్నట్టు అనిపిస్తోంది. మోదీని ఎదుర్కోవడమే తన తొలి కర్తవ్యం అని..మిగతావి ఎలా జరిగితే అలా జరుగుతాయని అన్నారే తప్ప ఆ ప్రతిపాదనల్ని కొట్టిపారేయలేదు. నిజంగా ఆ పోటీకి అర్హుడే అని పార్టీ వర్గాలు కూడా గట్టిగానే చెబుతున్నాయి. ఏడాది కాలంలోనే పార్టీని తన గ్రిప్లో పెట్టుకోగలిగారు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు నమ్మిన బంటుగా ఉండడమే కాకుండా...మిగతా ప్రతిపక్షాలతో కమ్యూనికేషన్ని పెంచగలిగారు. వీటికి తోడు కర్ణాటక, తెలంగాణలో విజయం సాధించడం వెనక ఖర్గే పాత్ర తప్పకుండా ఉంది. రెండు చోట్లా మేనిఫెస్టోలు అంత బాగా ప్రజల్లోకి వెళ్లాయంటే అందుకు కారణం ఖర్గే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆయన వ్యూహాలు ఫలించాయి. కానీ ఉత్తరాదిలో మాత్రం ఈ స్ట్రాటెజీ వర్కౌట్ కాలేదు. రాజస్థాన్లో సచిన్ పైలట్, అశోక్ గహ్లోట్ మధ్య ఉన్న విభేదాలను ఆయన పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయారన్న వాదనలూ ఉన్నాయి. అయితే..అంతకు ముందు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు రణ్దీప్ సింగ్ సుర్జేవాలా, జైరాం రమేశ్ మధ్య ఉన్న వైరంతో పార్టీకి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్త పడడంలో మాత్రం సక్సెస్ అయ్యారు మల్లికార్జున్ ఖర్గే. అంతే కాదు. బీజేపీ ఎక్కడైతే బలహీనంగా ఉందో అక్కడ స్వింగ్ని తమ వైపు తిప్పుకోడంలో ఖర్గే సిద్ధహస్తుడు అన్న పేరుంది.ఇక రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ న్యాయ్ యాత్రనీ దగ్గరుండి పరిశీలించనున్నారు. ఇది కాంగ్రెస్ ఫేట్ని తప్పకుండా మారుస్తుందన్న ధీమాతో ఉన్నారాయన. కానీ...ఇండియా కూటమి చివరి వరకూ విడిపోకుండా కలిపి ఉంచే పెద్ద బాధ్యత ఖర్గేపైనే ఉంది. ఏ మాత్రం తేడా వచ్చినా అది పార్టీపైనే కాకుండా ఆయన నాయకత్వంపైనా ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇప్పుడు అసలు సిసలు సవాల్...లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంచుకోవడం. అలకలు, అసంతృప్తులు లేకుండా జాగ్రత్త పడడం కత్తిమీద సామే. ఈ ఫేజ్ని ఆయన ఎలా దాటుతారా అన్నదే చూడాల్సి ఉంది.

